ప్రజాశక్తి

శనివారం 25 అక్టోబర్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ముంచేస్తున్న వానలు

పొలాల్లో నీరు నిలిచి దెబ్బతింటున్న పైర్లు కుళ్లుతున్న ఉల్లి.. పాడవుతున్న పత్తి



నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామ పరిధిలో నేల వాలిన మొక్కజొన్న



దెబ్బ తిన్న మినుము



గురవాయపాలెంలో తెగులు సోకిన ఉల్లి పైరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎడతెరిపి లేని వానలు పంటలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. పత్తి, ఉల్లి, ఇతర కూరగాయలు సాగయ్యే పొల్లాలో వర్షపు నీరు నిలిచి రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. నరసరావుపేట మండలంలోని యలమంద, గురవాయిపాలెం, కొండకావూరు, నాదెండ్ల మండలం చిరుమామిళ్ల తదితర గ్రామాల్లో సాగైన పైర్లు దెబ్బతినగా ఉల్లి కుళు్లతోందని రైతులు వాపోతున్నారు. తమ పొలాలను అధికా రులు పరిశీలించి కనీసం నష్టపరిహారమైనా ఇప్పించాలని వేడుకుంటున్నారు.

రైతులకు వాటిల్లుతున్న నష్టాలపై తాము పరిశీలించిన అంశాలను రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు వివరించారు. పత్తి, మొక్కజొన్న రైతులు పూర్తిగా నష్టపోయారని, పలు గ్రామాల్లో తాము ప్రత్యక్షంగా పర్యటించగా దెబ్బతిన్న పైర్లను చూపించి రైతులు ఆవేదనకు గురయ్యారని చెప్పారు. పత్తి పంట చేతికొచ్చే సమయంలో వానల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోగా మరో రెండ్రోజులు భారీ వర్షాలొస్తాయనే వార్తల నేపథ్యంలో ఈ నష్టం మరింత ఎక్కువగా ఉంటుందని చెప్పారు. తడిసిన పత్తి, మొక్కజొన్న, ధాన్యం, ఇతర అపరాల పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనాలని గోపాలరావు డిమాండ్ ▶ 2లో

ప్రాథమిక ఆర్థిక సూత్రాలే సుస్థిర స్వేచ్ఛకు పునాది

విజ్ఞాన్ విద్యార్థులతో ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్



మాట్లాడుతున్న ప్రభాత్‌పట్నాయక్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ఐదు ప్రాథమిక సూత్రాలు – అభివృద్ధి, సమానత్వం, స్థిరత్వం, సామాజిక భద్రత, ప్రజల భాగస్వామ్యం సుస్థిర ఆర్థికస్వేచ్ఛకు పునాది కావాలని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 'ఉద్భవ్యా- ఇగ్నైటింగ్ విజ్డమ్, ఇన్‌స్పైరింగ్ చేంజ్' అనే నూతన కార్యక్రమ సిరీస్‌ను శుక్రవారం ప్రారంభించారు. ముందుగా 'వాయిస్ ఆఫ్ విజ్డమ్-కన్వర్సేషన్స్ ఫర్ ఎ ఛేంజింగ్ వరల్డ్' అనే పేరుతో ప్రారంభమైన మొదటి చాప్టర్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. 'ఫ్రీడమ్ ఇన్ ది ఏజ్ ఆఫ్ గ్లోబలైజేషన్' అనే అంశంపై విద్యార్థులకు ప్రభాత్ పట్నాయక్ స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసం ఇచ్చారు. ప్రస్తుత గ్లోబలైజేషన్ యుగంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు మందగమనం దిశగా వెళ్తున్నాయని, ఈ పరిస్థితి ఉన్న వ్యవస్థలపైనే సవాలు విసురుతోందని చెప్పారు. సంక్షోభం అంటే కేవలం ఆర్థిక క్షీణత కాదని, అది ప్రస్తుత వ్యవస్థను ప్రశ్నించే, మార్పును కోరుకునే దశ అని వివరించారు. పేదరికాన్ని పూర్తిగా అంతరించజేయడం కష్టమని, ప్రపంచ ఆర్థిక నిర్మాణంలో ఉన్న లోపాల వల్ల అది నిరంతరం పునరుత్పత్తి అవుతూనే ఉంటుందని వివరించారు. గ్లోబలైజేషన్ ప్రభావంలో వ్యక్తిగత స్వేచ్ఛ క్షీణిస్తుందన్నారు. నిజమైన స్వేచ్ఛ అంటే కేవలం రాజకీయ హక్కులు కాదని, ప్రతి వ్యక్తికి ఆర్థిక, సామాజిక, మానసిక స్వతంత్రత కలగడమని, ఈ మూడు లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణం అవుతుందని స్పష్టం చేశారు. గ్లోబలైజేషన్ ప్రపంచాన్ని ఆర్థికంగా ఏకం చేసినప్పటికీ, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అసమానతలను మరింతగా ▶ 2లో



భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

సర్వేయర్లతో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సర్వే అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ఆదేశించారు. 3వ విడత రీసర్వేపై మండల సర్వేయర్లతో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జెసి శుక్రవారం సమీక్షించారు. గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న రీసర్వేలను క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అసైన్డ్, ఇనాం భూములు, మ్యూటేషన్, కన్వర్షన్, సబ్ డివిజన్స్, ఎఫ్ లైన్ పిటిషన్ వ్యవసాయ భూములు మార్పులు వంటి విషయాలపై పలు సూచనలిచ్చారు. రీసర్వే 3వ విడతను 44 రోజుల్లో, గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలన్నారు. గ్రీవెన్స్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇదిలా ఉండగా అక్టోబర్ 3న ప్రారంభమైన 3వ విడత రీసర్వేలో ఇప్పటి వరకు 25 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేశామని జిల్లా సర్వే అధికారిణి భాను కీర్తి వివరించారు.

భార్యను చంపిన కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి -గుంటూరు లీగల్

అనుమానంతోపాటు తన తండ్రి ఆమె పేరుతో పెట్టిన ఆస్తిని తిరిగి ఇవ్వనన్నందుకు భార్యను గొడ్డలితో నరికి చంపినట్లు నేరం రుజువు కావడంతో వట్టిచెరుకూరు మండలం, సౌపాడు ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న నిందితుడు నూతలపాటి వెంకటేశ్వర్లుకు జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. ఈ కేసులో ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ ఎమ్‌డి బర్కత్ అలీఖాన్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2016 జనవరి 9న సంతనూతలపాడు మండలం గురిజేపల్లికి చెందిన నూతలపాటి వెంకటేశ్వర్లుకు వట్టిచెరుకూరు మండలం సౌపాడు ఎస్సీ కాలనీకి చెందిన నూతలపాటి మౌనికతో వివాహం కాగా వీరిద్దరికీ ఇది 3వ వివాహమే. వివాహ సమయంలో వెంకటేశ్వర్లు తండ్రి అంజయ్య తమ గ్రామంలో తన పేరిట ఒకటిన్నర సెంట్లు స్థలంలో ఉన్న ఇంటిని కోడలు మౌనిక పేరుతో సెటిల్మెంట్ డీడ్ రాసి ఇచ్చాడు. వివాహ అనంతరం వెంకటేశ్వర్లు మౌనిక 6 నెలలు బల్లికురవ మండలం, అయినపూడిలో కూలి పనులు చేసుకుంటూ ఉన్నారు. అక్కడ మౌనికపై వెంకటేశ్వర్లు అనుమానం పెంచుకొని వేధిస్తూ ఉండేవాడు. తర్వాత వారిద్దరూ సౌపాడు వచ్చి మౌనిక పుట్టింట్లోనే ఉంటున్నారు. మరోవైపు భార్యపై వెంకటేశ్వర్లుకు అనుమానం రోజురోజుకూ పెరుగుతున్నా, తనతండ్రి ఆమె పేరుతో రాసిన ఇంటి స్థలాన్ని తిరిగి తాను పొందాలనే ఆలోచనతో అక్కడే ఉన్నాడు. ఈ క్రమంలో 2017 జనవరి 9న అత్తమామలు పక్క ఊరికి పొలం పనులకు వెళ్లగా వెంకటేశ్వర్లు మౌనిక గ్రామంలోని పనులకు వెళ్లి మధ్యాహ్నం తిరిగి వచ్చాక ఇద్దరికీ ▶ 2లో

ప్రైవేటు ట్రావెల్స్ అక్రమాలపై చర్యలు తీసుకోండి

- ప్రభుత్వ రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి : ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి - పెదకాకాని

కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నన్నపనేని శివాజీ, ముజఫర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఒరిస్సా రాష్ట్రంలో కేవలం 43 సీటింగ్ కాంట్రాక్ట్ క్యారియర్ పర్మిషన్ తీసుకొని స్లీపర్ కోచ్‌గా మార్పు చేసి అక్రమాలకు పాల్పడిన కావేరి ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బస్సు ప్రమాదంలో చనిపోయిన 19 మంది ప్రయాణికులకు సంతాపం తెలిపారు. మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే ఆర్టీసీ సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముంచేశాయని, మోటార్ వాహనాల చట్టంలో సవరణలు ఇందుకు ఉదాహరణని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, ప్రైవేట్ ట్రావెల్స్ అక్రమాలకు ప్రయాణికులు బలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు కాంట్రాక్ట్ క్యారియర్ పర్మిట్‌ను ఇతర రాష్ట్రాల్లో తీసుకొని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో అడ్డూఅదుపు లేకుండా ఆన్‌లైను ▶ 2లో

హాస్టళ్లు, కాలేజీల్లో సీసీ కెమెరాలు పెట్టాలి

విద్యార్థినుల రక్షణకు ప్రత్యేక చర్యలు అవసరం : ఐద్వా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

హాస్టల్, కళాశాలల విద్యార్థినులకు రక్షణ కల్పించాలని, హాస్టల్స్‌లో, కళాశాలలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, ఉపాధ్యక్షులు జి.ఉమశ్రీ డిమాండ్ చేశారు. పట్టణంలోని 17వ వార్డు, మండలంలోని రెంటపాళ్లలో శుక్రవారం నిర్వహించిన సదస్సుల్లో వారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరిలో గురకుల పాఠశాలకు చెందిన బాలికపై మాజీ కౌన్సిలర్ లైంగిక వేధింపులు దుర్మార్గమన్నారు. దేశంలో, రాష్ట్రంలో కూడా మహిళలపై దౌర్జన్యాలు, దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, చట్టాలను పటిష్టంగా అమలు ▶ 2లో



విద్యార్థినులు, తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఐద్వా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు ఉమశ్రీ

యువతకు శిక్షణ, ఉపాధికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ, ఐటిసి మిషన్ సునెహ్రాకల్, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనకు యువతీ, యువకులు ఈనెల 27వ తేదీ నుండి జిఎంసి ప్రధాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి ఉత్తీర్ణులైన 18 ఏళ్ళ నుండి 30 ఏళ్లలోపు యువతీ యువకులు అర్హులన్నారు. నిరుద్యోగ యువతకు హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, ఆటోమోటివ్ రంగాల్లో నల్లపాడు, బాపట్ల, గోరంట్లలోని శిక్షణా కేంద్రాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి, శిక్షణ అనంతరం వారికి ఉపాధి అవకాశాలను కూడా కల్పించడం, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ నుండి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణా కాలంలో వారికి ఉచిత వసతి, భోజనం, యూనిఫారం, పుస్తకాలు, బూట్లు అందిస్తారని తెలిపారు. ఈ నెల 27 నుండి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆసక్తి కల్గిన వారు వివరాలు నమోదు చేసుకోవచ్చుని, వివరాలకు అభినయ్ కుమార్ (99084 49930) ని సంప్రదించ వచ్చుని తెలిపారు.

కేబుల్ ఆపరేటర్‌కు వినియోగదారుల ఫోరం వడ్డన

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

వినియోగదారుడినికి కేబుల్ నెట్‌వర్క్ వారు సరైన సర్వీసు అందివ్వని కారణంగా జిల్లా వినియోగదారుల ఫోరం జరిమానా విధించింది. నగరంలోని గోరంట్ల నివాసి వేమూరి నాగమణి 2020లో శ్రీ తేజస్విని కేబుల్ నెట్‌వర్క్ ద్వారా ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్ పొందింది. కొన్ని రోజులపాటు కేబుల్ సరిగానే పనిచేసింది. తర్వాత సుమారు సంవత్సరంపాటు సదరు కేబుల్ నెట్‌వర్క్ వారు సరైన సర్వీసు అందించకపోవటంతో వారిని అనేక సార్లు సంప్రదించినా ఉపయోగం లేకపోవటంతో నాగమణి గుంటూరు జిల్లా కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించారు. గుంటూరు జిల్లా కన్స్యూమర్ ఫోరం కేసును విచారించి సదరు కేబుల్ టివి వారు సరైన్ నెట్‌వర్క్ అందివ్వలేదని నిర్ధారించి అక్టోబర్ 21న తుది తీర్పు వెలువరించారు. నాగమణికి తేజస్విని నెట్‌వర్క్ వారు అసౌకర్యం కలిగించినందుకు రూ.15వేలు, కోర్టు ఖర్చుల కింద రూ.5వేలు, వారు కోరితే కనెక్షన్ పునరుద్ధరించే విధంగా తీర్పు ఇచ్చారు. ఈ మొత్తం ప్రక్రియను ఆరు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

జిఎంసి విద్యుత్ కార్మికులకు రక్షణ పరికరాలు

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి విద్యుత్ విభాగంలో విధులు నిర్వహించే కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ రక్షణ పరికరాలను తప్పనిసరిగా ధరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని 67 మంది విద్యుత్ కార్మికులకు కౌన్సిల్ సమావేశ మందిరం వద్ద రక్షణ పరికరాలను మేయర్, కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించడం, ప్రతినెల 3 శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ విభాగంలో విధులు నిర్వహించే వారికి కూడా కటింగ్ ప్లేయర్, స్క్రూ డ్రైవర్, సుత్తి, షఉస్, రెయిన్ కోట్, సేఫ్టీ బెల్ట్, ఫ్లాట్ రెంచీలు, రింగు రెంచీలు, ఎల్లంకి సెట్, ట్రీ కట్టర్, టార్చ్ లైట్, నిచ్చెనలు, హ్యాండ్ గ్లౌజులు, కటింగ్ ప్లేయర్, టైప్ సైడ్ కట్టర్స్ తో కూడిన కిట్లను అందించామని తెలిపారు.కార్యక్రమంలో ఈఈ వేణుగోపాల్, డిఈఈ సతీష్, ఏఈ మధు పాల్గొన్నారు.



325వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 325వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కే.స్టీవెన్, వై.సాంబశివరావు, ఎం.ఆశీర్వాదం, బి.సూర్యప్రకాష్, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో షేక్ ఇమాంబి, ఈదులముడి శరమ్మా, వేము. రిబ్కా, టి.దుర్గా భవాని, డి.నాగేశ్వరావు కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.గురవయ్య, డి.మాణిక్యారావు, బి.ఏసోబు పాల్గొన్నారు.



కొండకావూరు గ్రామంలో నీట మునిగిన చిక్కుడు

ముంచేస్తున్న వానలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. వ్యవసాయ శాఖాధికారులు సత్వరం స్పందించాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితిపై నష్ట అంచనాలు రూపొందించడంతోపాటు బాధిత రైతుల జాబితాను ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందేలా చూడాలని కోరారు. అయితే ఈ-క్రాప్ చేయించుకున్న రైతులు అధైర్య పడొద్దని, వారికి ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు అన్నారు.

పల్నాడు జిల్లాలో వర్షపాతం నమోదు ఇలా...

పల్నాడు జిల్లాలో గురువారం వరకు 330.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సత్తెనపల్లి 13.8, పిడుగురాళ్ల 13.4, రొంపిచర్ల 12.4, దాచేపల్లి 10.2, పెదకూరపాడు 9, నరసరావుపేట 8.6, అమరావతి 6.4, మాచవరం 25.4, అచ్చంపేట 2.2, చిలకలూరిపేట 24.2, వినుకొండ 19.6, నూజెండ్ల 18.6, ఈపూరు 15.8, నకరికల్లు 15.2 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

ప్రాథమిక ఆర్థిక సూత్రాలే సుస్థిర స్వేచ్ఛకు పునాది

(మొదటి పేజీ తరువాయి)

పెంచిందని విశదీకరించారు. ప్రపంచ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, సాధారణ ప్రజల ఆర్థిక స్వేచ్ఛ రోజురోజుకీ తగ్గిపోతోందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, గ్లోబల్ మార్కెట్ ఒత్తిడికి లోనుకాకుండా తమ ఆర్థిక విధానాలను రూపొందించుకోవాలని సూచించారు. స్వేచ్ఛ అనేది ప్రతివ్యక్తికి గౌరవప్రదమైన జీవనోపాధి, విద్య, ఆరోగ్యం, అవకాశాలు లభించే సమాజాన్ని నిర్మించడం ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జ్ఞానం ఎప్పుడూ పంచుకున్నప్పుడే పెరుగుతుందని, ఒకరితో ఒకరు నేర్చుకోవడం, పరస్పర మేధో మార్పిడి సమాజ అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. విద్యార్థులు తమ మేధో పరిపక్వతను పెంపొందించుకోవడం, వ్యక్తిత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అవసరమని అన్నారు. భవిష్యత్తులో నాయకత్వం వహించాలంటే వినయంతో నేర్చుకోవడం, శ్రద్ధగా వినడం, పరిశీలనతో వ్యవహరించడం అత్యంత కీలకమన్నారు. ఒక మంచి మాట, ఒక స్ఫూర్తిదాయక ఆలోచన మన జీవితాన్ని సరైన దారిలో నడిపించగలదని చెప్పారు. అనంతరం ప్రధాన అతిథిని సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భార్యను చంపిన కేసులో జీవిత ఖైదు

(మొదటి పేజీ తరువాయి)

గొడవ జరిగి వెంకటేశ్వర్లు గొడ్డలితో మౌనిక తలపై నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. వెంకటేశ్వర్లు ఇంటి బయట గడియ పెట్టి గొడ్డలి తీసుకొని సైకిల్‌పై పరారయ్యాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన మౌనిక తల్లిదండ్రులు ఆమె చనిపోయి ఉండటం చూశారు. తండ్రి వీరయ్య ఫిర్యాదు మేరకు వట్టిచెరుకూరు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. అదేనెల 12న వెంకటేశ్వర్లను ఏటుకూరు గ్రామ సెంటర్‌లో అరెస్టు చేశారు. దర్యాప్తులో అతను ఇచ్చిన సమాచారం మేరకు లింగంగుంట పాలెం పెట్రోల్ బంక్ దగ్గరి సత్రం వెనుక అతను దాచిన హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు అనంతరం చేబ్రోలు సర్కిల్ సిఐ జి.రవికుమార్ కోర్టులో ఛార్జ్‌షీటు దాఖలు చేశాడు. విచారణ అనంతరం వెంకటేశ్వర్లుపై హత్యానేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ప్రైవేటు ట్రావెల్స్ అక్రమాలపై చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు బుక్ చేస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా స్టేజి క్యారియర్‌గా నడుపుతున్నారని తెలిపారు. రాజకీయ నాయకుల బినామీ పేర్లతో నడుస్తున్న ఈ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సంస్థలపై రవాణా శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాజాగా ప్రమాదానికి గురైన కావేరి ట్రావెల్స్ బస్సు డిజైన్‌లో తప్పులు, పెండింగ్ చలానాలు రూ.23,120 పెండింగ్ ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల వాహనాలు సీజ్ చేసి పెండింగ్ చలానాలు వసూలు చేసే అధికారులు బడా సంస్థలపై చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థల యజమానులు రాజకీయ నాయకుల పలుకుబడిని ఉపయోగించి నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ బస్సులు బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ప్రైవేట్ బస్సులు నిషేధించాలని డిమాండ్ చేశారు.

హాస్టళ్లు, కాలేజీల్లో సీసీ కెమెరాలు పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. భేటి బచావో.. భేటి పడావో అని ప్రధాని మోడీ నినాదం ప్రచారానికే పరిమితమవుతోందన్నారు. పిల్లలు, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన పెంచాలని, వారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దారుణాలకు ఒడిగట్టిన వారిని వేగంగా విచారణ చేసి శిక్షలు అమలు చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఐద్వా పల్నాడు జిల్లా అధ్యక్షులు జె.అనూష, పట్టణ అధ్యక్షులు కె.సుధారాణి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.అమూల్య, ఐద్వా నాయకులు ఎం.రమాకుమారి, ఎస్.స్వాతి, జయలక్ష్మి, నిరంజని, హైమావతి పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - పెదకాకాని

మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం కాకూడదని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకానిలోని అంబేద్కర్ నగర్ లో పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళి ఆధ్వర్యంలో మండల వైసిపి అధ్యక్షులు ముడియాల మల్లికార్జున్ రెడ్డి వైద్య కళాశాలలు ప్రైవేటు పరం అయితే జరిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారి వద్ద నుంచి సంతకాలు తీసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మురికిపూడి చంద్రశేఖర్, వార్డ్ మెంబర్ మురికిపూడి శేఖర్, పెదకాకాని మండలం అంగన్వాడి అధ్యక్షురాలు బంక జయ మేరీ, భాను, పాల్గొన్నారు.

30 మంది 'మిట్టపల్లి' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం మిట్టపల్లి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన వివిధ క్యాంపస్ ఇంటర్వ్యూల లో కళాశాల నుంచి 30 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపి కృష్ణ తెలిపారు. వారికి వార్షిక వేతనం రూ.3 నుండి 5 లక్షలు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ శ్రీ ఎం.బి. వి. సత్యనారాయణ అభినందించారు. ఈ పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతికాలు అందిపుచ్చుకుంటే విజయ అవకాశాలు పుష్కలంగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏవో సి.హెచ్ శ్రీనివాసరావు , టి.పి.ఓ విజయ్ కుమార్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సురక్ష యాప్ పై అవగాహన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : నియోజకవర్గంలోని గుంటూరు రూరల్ మండలంలో శుక్రవారం శీను వైన్ మార్ట్ అక్రమ, కల్తి మద్యం వినియోగాన్ని అరికట్టేందుకు, ఏపీ ఎక్సేంజ్ సురక్ష మొబైల్ యాప్ అవగాహన కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మద్యం సిసాపై ఉండే కోడ్ ను వినియోగదారులు తప్పనిసరిగా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌లో స్కాన్ చేసి, మద్యం నాణ్యతను తనిఖీ చేసుకోవాలని కోరారు. తద్వారా కల్తీలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. సురక్ష యాప్ ఏర్పాటు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం లో ఎక్సేంజ్ అధికారులు, రాష్ట్ర రైతు మీడియా కో-ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంటల రక్షణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి


ప్రజాశక్తి-గుంటూరు

భారీ వర్షాలకు రైతులు పంటల రక్షణకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో అల్పపీడనం వల్ల కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ పంటల్లో క్రింద సూచించిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని తొలగించాలన్నారు. రాబోయే రెండ్రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలన్నారు. వరి పిలకలు కట్టే దశలో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్‌తోపాటు వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుందని, నష్టం చాలా వరకు తగ్గుతుందన్నారు. దుబ్బు చేసే దశలో వున్న పంటలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశించే అవకాశం ఉందని, రైతులు 0.2 గ్రాములు ప్లాంటమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని చెప్పారు. నత్రజని ఎరువును మోతాదుకు మించి ఉపయోగించకూడదని, రెండవ దఫా ఎరువును వేసుకోవడం వాయిదా వేసుకోవాలని తెలిపారు. కాండం కుళ్ళు రావడానికి అవకాశం ఎక్కువగా ఉందన్నారు. 2.5 గ్రాముల కార్బెండజిమ్, మ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లేదా 1 మిల్లీ లీటరు వాలిడామైసిన్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్గితెగులు కూడా రావడానికి అవకాశం ఎక్కువగా ఉందని, తెగులును గమనించినట్లయితే 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రత్తికి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెంటీమ మీటర్లు దూరంలో పాదులు తీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పాలని సూచించారు. మినుము పంటకు పొలములో ఉన్న మురుగు నీరు ఎప్పటికప్పుడు తీసివేయాలని చెప్పారు. వర్షం ఆగిన తరువాత లేత పైరులో సాయంత్రం వేళలో ఒక ఎకరానికి 15 కేజీల యురియా, 10 కేజి ల పొటాష్ వేయాలన్నారు.

గ్రీవెన్స్‌లో 16 అర్జీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం తుళ్లూరు సి ఆర్ డి ఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ లో అధికారులకు 16 అర్జీలు అందాయి.భూములకు సంబంధించిన అర్జీలు 15,సామాజిక సంక్షేమ విభాగం (ఇంజినీరింగ్)కు 1అర్జీ అందాయని గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ మేనేజ్ మెంట్ (జి ఆర్ ఎం) నోడల్ అధికారి పి జయశ్రీ చెప్పారు. ప్రతి శుక్రవారం ఉదయం గం 10 నుంచి మధ్యాహ్నం గం 1 వరకు జరిగే గ్రీవెన్స్‌ను రైతులు, రాజధాని ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డే లోస్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కెఎస్ భాగ్యరేఖ,జి భీమారావు, జి రవీందర్, ఎం శేషిరెడ్డి, సామజిక సంక్షేమ విభాగం డిసిడివో బొర్రా శ్రీనివాసరావు, ఎస్టేట్స్ విభాగ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే (ఎల్‌ఎ) ఎస్ రవీంద్ర ప్రసాద్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి హెచ్ మధుసూధనరావు, అధికారులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న నాయుడు చక్రనాగ్

నాయుడు చక్రనాగ్‌కు ఎడ్యుకాన్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్‌కు గత మూడు దశాబ్దాలుగా వేలాదిమంది విద్యార్థులను గ్లోబల్ లీడర్స్‌గా తీర్చిదిద్దినందుకుగాను మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మక 'ఎడ్ యు కాన్ 2025'అవార్డుతో సత్కరించారు.విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు భరత్ కుమార్, శాసనమండలి సభ్యులు ఎంవి రామచంద్రారెడ్డి, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అసోసియేషన్ నిషా అధ్యక్షులు కుల్‌భూషణ్ శర్మ, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు కొలసాని తులసి విష్ణుప్రసాద్, కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, పూర్వాధ్యక్షులు ఏ కష్టారెడ్డి, డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION), TENALI
I.A: 654/2025 IN O.S.23/2025

Between :-
Kavuri Jhansi .... Petitioner/Plaintiff
Vs
Koganti Bhaskara Rao and 5 others
.... Respondents/Defendants

To,
5th Respondent: Koganti Mounika, D/o late Venkateswara Rao, D.no 12-3-2, Panduranga pet, Tenali, Guntur District.
6th Respondent:
Koganti Kiran Bhargava, S/o late Venkateswara Rao, D.no 12-3-2, Panduranga pet, Tenali, Guntur District.

ఈ పై నెంబర్ కేసులో కోగంటి వేంకటేశ్వరరావు గారు చనిపోగా వారి వారసులుగా మీకు ఈ దావాలో ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాల యాపన చేస్తున్నందున ఈ పబ్లికేషన్ ద్వారా తెలియ పరచటమైనది. మీ హాజరు నిమిత్తం ది.14-11-2025 వ తేదీన శ్రీ కోర్టువారు వాయిదా వేసియు న్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు పిటిషన్ లో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 14-11-2025

ఇట్లు
చందు వెంకటేశ్వరరావు
వాది తరపు న్యాయవాది, తెనాలి
సెల్: 94408 52446

కాసింపీరాకు బలసాని అభినందన

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు వైసిపి మండల కన్వీనర్‌గా రెండవసారి ఎంపికైన షేక్ కాసింపీరాను శుక్రవారం ఏటుకూరు పార్టీ ఆఫీసులో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలసాని కిరణ్ కుమార్ అభినందించారు. మండలంలో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాసిం పీరా మాట్లాడుతూ రెండవసారి వైసిపి మండల కన్వీనర్‌గా అవకాశం ఇచ్చిన పార్టీ అధిష్టానానికి, కృషి చేసిన బలసాని కిరణ్‌కు ధన్య వాదాలు తెలియజేశారు. మండలంలో ప్రజా సమస్య లను గుర్తించి పరిష్కారం కొరకు కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్లు కూరేటి భూషయ్య, దివ్వి నాగేశ్వరరావు, సర్పంచ్ దాసరి పద్మారావు, నాయకులు గొట్టి ముక్కల సుబ్బారావు, జంపని సంజీవరావు, బండి ప్రసాద్, దివ్వి రాంబాబు పాల్గొన్నారు.



కాసింపీరాను అభినందిస్తున్న బలసాని కిరణ్‌కుమార్

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ ఎక్సైజ్ వారి కోర్టులో
ఓ.యస్.నెం.231/2025

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,సంగడిగుంట బ్రాంచ్,తరపున బ్రాంచ్ మేనేజర్ ....వాది
మరియు
గణపతి అశోక్ ... ప్రతివాది
టు,
గణపతి అశోక్, తండ్రి.శ్రీను,నివాసం.డోర్ నెం.19-14-26,ఇండియాకాలనీ7వలైను, గుంటూరు జిల్లా-522 003

పై నెంబరు దావాలో వాది, బ్యాంక్ వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:31-10-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:31-10-2025

ఆత్మకూరి ప్రదీప్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
సంపత్ నగర్, గుంటూరు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ ఎక్సైజ్ వారి కోర్టులో
ఓ.యస్.నెం.847/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఆర్.ఎ.సి.పి.సి. బ్రాంచ్,తరపున ముఖ్య కార్యనిర్వహణాధికారి (రికవరీ) ....వాది
మరియు
పసుపులేటి శివ లీల వగైరా ...ప్రతివాదులు
టు,
D-1: పసుపులేటి శివ లీల,భర్త.వంగ మట్టపల్లి రవి.
D-2: వంగ మట్టపల్లి రవి, తండ్రి. వి.కోటేశ్వరరావు, ఇరువురి నివాసం.ఫ్లాట్ నెం. 202, 1వ అంతస్తు, సాయి యస్.ఆర్.భ్రమరి నివాస్, పడాలవారి వీధి, నగరంపాలెం, గుంటూరు-522 004

పై నెంబరు దావాలో వాది , బ్యాంక్ వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:12-11-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:12-11-2025

ఆత్మకూరి ప్రదీప్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
సంపత్ నగర్, గుంటూరు.

నేటితో ముగియనున్న ఈ-క్రాప్ బుకింగ్

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఈ-క్రాప్ బుకింగ్ నేటితో ముగియనుందని ఏవో ఆర్.విజయబాబు తెలిపారు. రైతుసేవ కేంద్రాల్లో శనివారం సాయంత్రంలోపు చేయించుకోవాలన్నారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE, (SENIOR DIVISION), TENALI
Creditor I.P. No. 55/2025

Between :
Suryadevara Satish Babu .... Petitioner
Guntur
Vs
R1 : Inampudi Venkata Ramana @ Ramanamma, Tenali
R2 ; Inampudi Rajyalakshmi, Tenali
R3 : Inampudi Aruna @ Namburi Aruna, Tenali
R4 : Narra Srikanth Babu, Kolavennu Village
R5 : The Official Receiver, Guntur
.... Respondents

ఈ నెంబర్ పిటీషన్‌లో పిటీషనర్ రెస్పాండెంట్లపై క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేసుకొని వున్నారు. వాయిదా ది. 29-10-2025 నకు వాయిదా అయివున్నది. ఎవరికైనా రెస్పాండెంట్స్ బాకీ వున్న యెడల ఆ రోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదాతేది :29-10-2025

యం.సురేంద్రబాబు,
అడ్వకేట్, గుంటూరు.

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) :: TENALI
I.A. NO. 684/2024 IN O.S. NO. 192 /2009

Between:
K.Nageswara Rao
...... Petitioner/Plaintiff
Vs
Dhulipalla Vijaya Krishna Sarma & 2 others
.... Respondents/ Defendants

To:
2nd Respondent :
Smt. Subhashini, W/o Veerabhadraiah,
R/o.D.No. 7-3-66, 1st floor,
H/o. Chigurupati Subba Rao,
Beside Sree Kamakshi Temple,
Ganganamma pet, Tenali, Guntur Distirct.

పై నెంబర్ పిటీషన్‌లో పై తెల్పిన 2వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా పంపిన ఐ.ఏ. నోటిసులు మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారము ది.06-11-2025వ తేది ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

తెనాలి.
ది.24-10-2025

ఇట్లు
దిండు శ్రీనివాస్ B.Com.B.L.,
పిటీషనరు తరుపున న్యాయవాది, తెనాలి.
సెల్ నెం. 9849229704

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) / హామీదారు(లు):
ఋణగ్రహీత/డైరెక్టర్లు/ప్రమోటర్లు: 1. మెస్సర్స్ జెఎస్ఆర్ షాపింగ్ మాల్, షాప్ నెం. 28-279, మార్కెట్ సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. **2. శ్రీ జంజనం యువ కృష్ణ (భాగస్వామి),** తండ్రి: శ్రీనివాస రావు, డి.నెం. 2-998, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616. **3. శ్రీమతి జంజనం పద్మావతి (భాగస్వామి),** భర్త: శ్రీనివాస్ రావు, డి.నెం. 2-1000, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616. **4. శ్రీ షేక్ వజీర్ (హామీదారు),** తండ్రి: అబ్దుల్ గఫూర్, డి.నెం. 2-1016, 1వ లైన్, రామాలయం గుడి దగ్గర, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616. **5. శ్రీ జంజనం వేణు (హామీదారు),** తండ్రి: శివ నాగేశ్వర రావు, డి.నెం. 2-997, 1వ లైన్, రామాలయం గుడి దగ్గర, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616.

ఫెసిలిటీ రకం	లోన్ మంజూరు మొత్తం (రూ.)	ఎన్.పి.ఏ తేది 30.09.2025 నాటికి బకాయి మొత్తం
330305040063137 CCUTR	Rs. 50,00,000/-	Rs 92,13,537.16

గౌరవనీయులైన సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) తో కలిపి సెక్షన్ 13(3) క్రింద **ది. 14-10-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 31-07-2019**న నిరర్ధక ఆస్తి **(NPA)** గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. **ది. 30-09-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 92,13,537.16** (అక్షరాలా తొంభై రెండు లక్షల పదమూడు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయల పదహారు పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:

ఆస్తి 1: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పురుషోత్తమపట్నం గ్రామం, సర్వే నెం. 167, 2వ బ్లాక్ నందు, పాత డోర్ నెం. 2-644, కొత్త డోర్ నెం. 2-1016 కు దగ్గరగా ఉన్న మొత్తం ఎకరా 5.91 సెంట్లలలో భాగమైన 97 చదరపు గజాలు లేదా 81.10 చదరపు మీటర్ల ఖాళీ స్థలం శ్రీ షేక్ వజీర్ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** మెగావతు బాల నాయక్ గారి స్థలం -22.90 అడుగులు, **దక్షిణం:** షేక్ వజీర్ (హక్కుదారు) గారి స్థలం - 38.11 అడుగులు, **పడమర:** మున్సిపల్ బజారు -22.9 అడుగులు, **ఉత్తరం:** కేతవతి లక్ష్మి నాయక్ గారి ఇంటి గోడ - 37.8 అడుగులు. పై హద్దులలో గల 97 చదరపు గజాలు లేదా 81.10 చదరపు మీటర్ల ఖాళీ స్థలం.
ఆస్తి 2: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పురుషోత్తమపట్నం గ్రామము, సర్వే నెం. 197/2, ప్లాట్ నెం. 54, చిలకలూరిపేట మున్సిపాలిటీ 2వ బ్లాక్ నందు, సమీప డోర్ నెం. 2-1054 వద్ద గల 162 చదరపు గజాలు లేదా 135.36 చదరపు మీటర్ల ఖాళీ స్థలం శ్రీ జంజనం వేణు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** మండలనేని సత్యవతి గారి స్థలం -54.0 అడుగులు, **దక్షిణం:** 33 అడుగుల వెడల్పు గల బజారు - 27.00 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 55 - 55.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 54 (ఎగ్జిక్యూటెంట్స్ స్థలం) - 27.00 అడుగులు. పై సరిహద్దులలో గల 162 చదరపు గజాలు లేదా 135.36 చదరపు మీటర్ల ఖాళీ స్థలం.
ఆస్తి 3: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పురుషోత్తమపట్నం గ్రామము, సర్వే నెం. 167, 2వ బ్లాక్ నందు, సమీప డోర్ నెం. 2-1003 వద్ద గల, మొత్తం ఎకరా 5.91 సెంట్లలలో భాగమైన 133.1 చదరపు గజాలు లేదా 111.28 చదరపు మీటర్ల ఖాళీ స్థలం శ్రీ జంజనం వేణు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** తాటి శివ పార్వతి గారి స్థలం, **దక్షిణం:** బజారు, **పడమర:** మద్దాలి ఇందిరా దేవి గారి స్థలం, **ఉత్తరం:** మద్దాలి ఇందిరా దేవి గారి స్థలం. పై హద్దులలో గల 133.1 చదరపు గజాలు లేదా 111.28 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం పైన పేర్కొన్న **ది. 30.09.2025** నాటికి **రూ. 92,13,537.16** (అక్షరాలా తొంభై రెండు లక్షల పదమూడు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయల పదహారు పైసలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.
గమనిక: గతంలో జారీ చేయబడిన SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద గల డిమాండ్ నోటీసు, తేదీ 03.09.2018, ఉపసంహరించబడింది.

తేది: 14.10.2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) / హామీదారు(లు):
ఋణగ్రహీత/డైరెక్టర్లు/ప్రమోటర్లు: 1. శ్రీ తోట సుబ్బారావు, తండ్రి: పరమేశ్వర రావు, డి.నెం. 4-91, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. **2. శ్రీమతి తోట రాజేశ్వరి,** భర్త: తోట సుబ్బారావు, డి.నెం. 4-91, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616.

ఫెసిలిటీ రకం	లోన్ మంజూరు మొత్తం (రూ.)	ఎన్.పి.ఏ తేది 30.09.2025 నాటికి బకాయి మొత్తం
330306650630440 TLU15	Rs. 41,16,000/-	Rs. 68,00,945.51

గౌరవనీయులైన సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) తో కలిపి సెక్షన్ 13(3) క్రింద **ది. 15-10-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 30-09-2019**న నిరర్ధక ఆస్తి **(NPA)** గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. **ది. 30-09-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 68,00,945.51** (అక్షరాలా అరవై ఎనిమిది లక్షల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ పంచాయతీ, గణపవరం గ్రామం, సర్వే నెం. 487/1, సమీప డోర్ నెం. 9-160/1 లో గల స్థలం మరియు భవనం శ్రీ తోట సుబ్బారావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** మేకపోతుల కోటేశ్వర రావు గారి స్థలం -44.00 అడుగులు, **దక్షిణం:** 16 అడుగుల వెడల్పు గల బజారు -34.8 అడుగులు, **పడమర:** కొత్తకో లక్ష్మి శేషు గారి స్థలం -44.00 అడుగులు, **ఉత్తరం:** శంఖ రమణ మొదలైన వారి స్థలం -34.80 అడుగులు.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం పైన పేర్కొన్న **ది. 30.09.2025** నాటికి **రూ. 68,00,945.51** (అక్షరాలా అరవై ఎనిమిది లక్షల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.
గమనిక: గతంలో జారీ చేయబడిన SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద గల డిమాండ్ నోటీసు, తేదీ 03.02.2022, ఉపసంహరించబడింది.

తేది: 15.10.2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

DEBTS THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL D.NO.31- 31-21, NARAYANA BHAVAN, SAIBABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM
S.A. No 160/2025
SUMMONS TO RESPONDENTS No.3 and 4 BY WAY OF PAPER PUBLICATION UNDER SUB SECTION (4) OF SECTION 19 OF THE ACT READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL(PROCEDURE) RULE,1993

Between:
Smt P.Vishali ...Applicant
And
Authorized officer, ICICI Bank, Vijayawada and others. ...Respondents
Resp.No.3
Smt. Chava Krishna Kumari, W/o Sambasiva Rao, D.no.3-48, Yedlapalli Village, Chundur Mandal, Guntur District.
Resp.No.4
Smt. Aremanda Nirmala Kumari, W/o Siva Naga Malleswara Rao, Ithanagar, Jayaprakash Nagar, Tenali, Guntur District.

NOTICE TO RESPONDENTS NO. 3 & 4

Whereas, S.A 160/25 is filed by the applicant before Debt Recovery Tribunal, Visakhapatnam and the same is posted to 31-10-2025 For service of summons. Whereas the Hon'ble Tribunal is pleased to issue summon on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt. In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under

i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) P To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v)You are liable to account for the sale proceeds realized by the sale of the secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof the applicant before Registrar on 31-10-2025 at 10.30 AM. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this day of the 15th day of October 2025

Registrar,
Debts Recovery Tribunal
Visakhapatnam

మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వర్షాల నేపథ్యంలో తక్షణ సహాయక చర్యల నిమిత్తం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పి.శ్రీహరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు, పల్లపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు కూలిపోవడం, భవనాలు పడిపోవడం లేదా ఇళ్లలోకి నీరు చేరడం వంటి పరిస్థితులు ఏర్పడితే వెంటనే కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నంబర్ 08647-253994కు సమాచారం అందించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.



సామాజిక తనిఖీ రికవరీ సదస్సు నిర్వహిస్తున్న జిల్లా విజిలెన్స్ అధికారి హీరాలాల్

ఉపాధి హామీ సామాజిక తనిఖీ రికవరీ సదస్సు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మహాత్మాగాంధి ఉపాధి హామీ సామాజిక తనిఖీ రికవరీ సదస్సును శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ అధికారి కె. హీరాలాల్ నిర్వహించారు. ఉపాధిహామీని మొదలు పెట్టినప్పుడు నుండి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న సామాజిక తనిఖీ రికవరీలు చెల్లించాలని కోరారు. ఏపిడి జి.సత్యనారాయణ మాట్లాడుతూ రికవరీ చెల్లించని వారిపై ఆర్ఆర్ యాక్ట్ ద్వారా రికవరీ చేస్తామన్నారు. ఎంపీడీవో ఫణికుమార్ మాట్లాడుతూ రికవరీ ఉన్న అందరికీ నోటీసులు ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ రికవరి పెండింగ్ ఉన్నవారు ఏమైనా ఆధారాలుంటే చూపించుకోవాలని, లేకుంటే మొత్తం చెల్లించాలి అన్నారు. కార్యక్రమంలో ఏపివో నాగశ్రీనివాస్. ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు అధ్వానం.. వెళ్లాలంటే భయం..

ప్రజాశక్తి-సత్తెనపల్లి



పట్టణంలోని 10వ వార్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి గుడి రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు గుండా వెళ్లే బీసీ హాస్టల్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా ఈ రోడ్డు బురదమయమై, పెద్ద పెద్ద గుంతలు, ముళ్ళ కంప, చెట్లు పాములతో తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. రాత్రులు వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో మందు బాబులు, ఆకతాయిలు అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. వీరు తమ ప్రవర్తనతో స్థానిక మహిళలు, హాస్టల్ విద్యార్థినులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాత్రులు ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించాలంటే బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని రోడ్డు మరమ్మతులు చేయించాలని, కంపచెట్లను తొలగించి విధిదీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థులు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణం కోసం గతంలోనే మున్సిపల్ తీర్మానం చేసినా పనులు మాత్రం చేయడం లేదని స్థానికులంటున్నారు.

కౌలురైతులకు ప్రజలంతా అండగా నిలవాలి

- **29న యడ్లపాడులో కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా మహాసభ**
- **జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి పిలుపు**

ప్రజాశక్తి - యడ్లపాడు

వ్యవసాయాభివృద్ధి, కౌలురైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు యడ్లపాడులో కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా 4వ మహాసభను 29న నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ తెలిపారు. కౌలురైతులకు గుర్తింపు కార్డుల జారీకి అడ్డంకిగా ఉన్న 2019 పంట సాగు హక్కు చట్టంలోని భూ యజమాని అంగీకారం నిబంధనను ఎత్తేయాలని ఆయన కోరారు. కార్డుకోసం దరఖాస్తు చేసుకున్న వారిని గ్రామ సచివాలయం పరిధిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో గుర్తించి గ్రామ సభల ద్వారా కార్డులు జారీ చేయాలని కోరారు. భూ యజమాని అనుమతి అవసరం లేకుండా కార్డులు ఇస్తామని ఎన్నికల్లో కూటమి హామీనిచ్చినా నేటికీ అమలు చేయలేదని, నూతన కౌలు చట్టం ముసాయిదాను రూపొందించి నాలుగు ప్రాంతాల్లో సభలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకుందని, దీన్ని సమగ్రంగా పరిశీలించి కొన్ని మార్పులు చేర్పులతో 34 రకాల సవరణలు చేసి కౌలు రైతులకు అన్ని విధాలా ఉపయోగపడేలా కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచగా 16 నెలలు గడుస్తున్నా దాని ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. గతంలో వారు వ్యతిరేకించిన పాత చట్టాన్నే అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులుంటే 5 లక్షల మందికైనా కార్డులివ్వలేదని, కౌల్దార్లకు అన్నదాత సుఖీభవ సాయం రూ.20 వేలను అక్టోబర్‌లో ఇస్తామని చెప్పినా ఇప్పటికీ విధి విధానాలు ఇంతవరకూ ప్రకటించనేలేదని తెలిపారు. సామాజిక తరగతులతో సంబంధం లేకుండా భూమి లేని కౌలు రైతులందరికీ పెట్టుబడి సహాయం ఇస్తామని చెప్పారేగాని అర్హుల పేర్లు మాత్రం ప్రకటించలేదని విమర్శించారు. కౌలురైతులకు ప్రభుత్వ రాయితీలు కూడా రావడం లేదని, పంట రుణాలివ్వడం లేదని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం ఒక్కో రైతుకు పంట స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ.2 లక్షల వరకు తాకట్టు లేని రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉన్నా అమలు చేయడం లేదని తెలిపారు. దీంతో కౌలు రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటు రుణాల పై ఆధారపడి పంటలు పండిస్తున్నారని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం వాటిల్లినా కౌలురైతులను పట్టించుకోవడం లేదని, ఆ పరిహారమూ భూ యజమానులకే వెళ్తోందని తెలిపారు. పంటలకు మద్దతు ధరలూ దక్కక కౌలురైతులు అప్పులపాలవుతున్నారని, మార్కెట్‌లో దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వ్యవసాయం గిట్టుబాటవ్వక భూయజమానులు పొలాలను కౌలుకిచ్చి ఇతర రంగాల్లో స్థిరపడుతున్నారని, ఇప్పుడు వ్యవసాయ భారాన్ని కౌలురైతులు, వారి కుటుంబీకులే మోస్తున్నారని చెప్పారు. ప్రజలకు అవసరమైన పంటలను పండించడంతోపాటు పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకును కౌలురైతులే అందిస్తున్నారని, వారిని సంక్షేమాన్ని గురించి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ క్రమంలో వ్యవసాయాన్ని రక్షించుకోవాలని, కౌలురైతుల సంక్షేమం కోసం వ్యవసాయ కార్మికులు, వ్యవసాయంపై పరోక్షంగా ఆధారపడిన వారు కృషి చేయాలని కోరారు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలని, మన వ్యవసాయ ఉత్పత్తులపై ధనిక దేశాలు విధిస్తున్న సుంకాలు, వారి దిగుమతులపై మన దేశం విధిస్తున్న సుంకాలులను ఎత్తి వేయాలని, అమెరికా పాలకులు తెస్తున్న ఒత్తిళ్లపై మన పాలకులు మాట్లాడకపోవడాన్ని నిరసించాలని కోరారు. మన వ్యవసాయాన్ని తీవ్ర నష్టాల్లోకి నెట్టే ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు కౌలురైతు సంఘం జిల్లా మహాసభలో కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. మహాసభ జయప్రదానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.

రేపు పిడుగురాళ్లలో సిఐటియు పల్నాడు జిల్లా మహాసభ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



పట్టణంలోని పిల్లుట్ల రోడ్డు నందు గల టీఎస్ రెడ్డి డిగ్రీ కాలేజ్ సమీపంలో కాంట్రకుంట సీతారామయ్య ప్రాంగణంలో సిఐటియు పల్నాడు జిల్లా 2వ మహాసభ ఆదివారం నిర్వహించనున్నట్లు సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. భవిష్యత్తు కార్యచరణపై మహాసభలో చర్చించి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఇదే సందర్భగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకుంటామని చెప్పారు. మహాసభకు సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని, ఆదివారం ఉదయం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్లో బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహాసభ సందర్భంగా పట్టణంలో రోడ్డు డివైడర్‌కు ఏర్పాటుచేసిన తోరణాలను, జెండాలను అధికారులు తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు అండగా నిలబడి పోరాడే సిఐటియుపై అధికారులు వివక్ష చూపించడం సరికాదన్నారు. గతంలో ఇదే డివైడర్లకు అధికార పార్టీల తోరణాలు జెండాలు కట్టినప్పుడు అడ్డు చెప్పని అధికారులు నేడు సిఐటియు జెండాలు, తోరణాలు తీసివేయటం దుర్మార్గమని అన్నారు.

తాగునీటి సరఫరా మూడ్రోజులు బంద్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో 27, 28, 29 తేదీల్లో మూడ్రోజులు పాటు తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆనంద్ శుక్రవారం తెలిపారు. రక్షితనీటి సరఫరా ట్రీట్మెంట్ ప్లాంట్లో మరమ్మతులు కారణంగా నీటి సరఫరా నిలిపిస్తున్నట్లు చెప్పారు. వెంగళరెడ్డినగర్, రఘురాం నగర్, బోయ కాలనీ, రాజుల కాలనీ, పార్క్ ఏరియా, మున్సిపల్ ఏరియా, కొత్తపేట, నాగన్నకుంట, యానాది కాలనీ, పాత సాలిపేట, మెయిన్ రోడ్డు, అమ్మవారి గుడి ఏరియా, బజాజ్ షోరూం ఏరియా, వడ్డవల్లి ఏరియా, ఆంజనేయ స్వామిగుడి ఏరియా, శాస్త్రినగర్, శాలివాహన నగర్, చెంచు కాలనీ, సుందరయ్య కాలనీ, పాత బస్టాండ్ ఏరియా ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజలు ముందుజాగ్రత్తగా ట్యాంకులు నింపుకోవాలని సూచించారు. ఈ విషయాలను గమనించి పట్టణ ప్రజలు తమకు సహకరించాలని కమిషనర్ కోరారు.

వచ్చేనెల లోగా పనులు పూర్తి చేయాలి : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ పనులను వచ్చేనెలలోగా పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో తాగునీటి సమస్య రాకుండా యుద్ధ ప్రాతిపదిన పనులు చేపట్టాలని, నిధులను 15 ఫైనాన్స్ కమిషన్, జెడ్‌పి నుండి మంజూరు చేస్తామని చెప్పారు. ఆయా కాలనీల్లో అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించాలన్నారు. తాగునీరు సరఫరా కోసం పంప్ సెట్స్, పైప్ లైన్లు, విద్యుత్ సౌకర్యం తదితర అంశాలపై పరిశీలించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులు ఇచ్చేటప్పుడు సంబంధిత డిఈ చెక్ లిస్ట్‌తో కూడిన బిల్లులతో జెడ్‌పి సీఈఓకు బిల్లులు అందజేయాలని చెప్పారు. ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజనలో భాగంగా గ్రామ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల స్థితిని సమీక్షించి, అటవీశాఖ ద్వారా డిఎంఎఫ్ గ్రాంట్ కింద గ్రావెల్ ఫార్మేషన్ వరకు పనులు ప్రతిపాదించాలని చెప్పారు. రోడ్ల పనులకు సంబంధించిన అటవీశాఖ క్లియరెన్స్ స్థితిపై సమీక్షించి వివరాలను సమగ్రంగా సమర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణాలు, మరమ్మతులు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. సమీక్షలో పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ ఈఈ కె.ముత్తయ్య, పిఐయు సంపత్ కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం జిల్లా అధికారి టి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాచర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి పరికరాల కొనుగోలుపై సమీక్ష

మాచర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి సిఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేయాల్సిన పరికరాలపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఎపిఎంఎస్ఐడిసి వద్ద ఇప్పటికే సిద్ధంగా ఉన్న పరికరాలను వారి ద్వారా సమకూర్చి, మిగిలిన అవసరమైన పరికరాలను జిల్లా పర్చేస్ కమిటీ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎపిఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్-పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ప్రతినిధులు, ఎపిడిఎంఐఎస్ ప్రతినిధులు శ్రీకాంత్, కలెక్టరేట్ నుండి సిపిఒ మాలతి, కృష్ణకిషోర్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల కోసం నేడు ప్రత్యేక గ్రీవెన్స్

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రతినెలా 4వ శనివారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్‌ను శనివారం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో నిర్వహిస్తామని కలెక్టర్ కృతికశుక్లా తెలిపారు. సమస్యలున్నవారు సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.

భవనం నాగిరెడ్డికి అబ్దుల్ కలాం అవార్డు

ప్రజాశక్తి - సత్తెనపల్లి



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ భవనం నాగిరెడ్డికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్-2025 లభించింది. 30 ఏళ్లుగా సత్తెనపల్లి పట్టణంలో విద్యా సంస్థను స్థాపించి విద్యారంగంలో విశిష్ట సేవ చేసినందుకు, అసోసియేషన్‌లో 27 ఏళ్లుగా అనేక పదవులు నిర్వహించి డివిజన్ స్థాయిలో పాఠశాల నిర్వహించే వారి సమస్యల పరిష్కారంలో ప్రముఖ పాత్ర వహించినందుకు, అనేక పోటీల నిర్వహణ, సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు నాగిరెడ్డి తెలిపారు. అవార్డును సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్పి.ఎల్.టివో) ఆధ్వర్యంలో గుంటూరు రెవెన్యూ కళ్యాణ మండపంలో ఈనెల 26న అవార్డును అందుకోనున్నట్లు చెప్పారు. నాగిరెడ్డికి ఎపిపియుఎస్ఎంఎ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు డాక్టర్ వేలుగూరి సుబ్బారాయుడు, అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని, వైస్ ప్రెసిడెంట్ తోట శ్రీనివాసరావు, కార్యదర్శి జి.శివకుమార్‌రెడ్డి, కోశాధికారి ఎన్.రామారావు, పలు ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

నరకప్రాయం రాజధాని ప్రయాణం

'రాజధాని అమరావతికి ప్రయాణం అంటే వాహన దారులు, ప్రయాణీకులు హడలిపోతున్నారు. పెదపరిమి - తుళ్లూరు మధ్య భారీ గుంతల కారణంగా వరుసగా లారీలు ప్రమాదాలకు గురికావడంతో, బస్సుల్లో ప్రయాణించాలన్నా భయమేస్తోందని ప్రయాణీకులు అంటున్నారు.భారీ గుంతలతో ప్రయాణం నిత్యం నరక ప్రాయంగా ఉంటోందని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు.

- ప్రజాశక్తి, తుళ్లూరు



పెదపరిమి - తుళ్లూరు మధ్య బోల్తా కొట్టిన లారీ.. (ఫైల్) రోడ్డుపై పడిన భారీ గుంతలు..





- పల్టీలు కొడుతున్న లారీలు
- వరుస ప్రమాదాలతో ప్రజల బెంబేలు

గుంటూరు, పరిసర ప్రాంతాల నుంచి కార్లు, ద్విచక్ర వాహనాలపై రాజధానికి నిత్యం రాకపోకలు సాగుతుంటాయి. సచివాలయం,హైకోర్టుకు ఉన్నతాధికారులు, జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది ప్రతిరోజూ ప్రయాణం సాగిస్తుంటారు. తుళ్లూరు నుంచి గుంటూరుకు ఆర్ టి సి బస్సులు, ఆటోలలో ప్రయాణాలు జరుగుతాయి.రోడ్లు అధ్వాన్నంగా మారడంతో రాజధానికి ప్రయాణం అంటేనే జంకుతున్నారు..' టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక పాడైన రోడ్లను నిర్మించకుండా మరమ్మతులతో సరిపుచ్చింది. గోతులు పూడ్చడం, ప్యాచ్ వర్కులు చేసి వదిలేచింది. దీంతో రోడ్ల పరిస్థితి మొదటి కొచ్చింది.గుంటూరు - తుళ్లూరు ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. పెదపరిమి - తుళ్లూరు మధ్య బొమ్మలరోడ్డు సమీపంలో భారీ గుంతలు ఏర్పడ్డాయి.గుంతలో బుధవారం లారీ కూరుకుపోగా క్రేన్‌తో బయటికి తీశారు. మరుసటి రోజు గురువారం మరో లారీ రోడ్డు పక్కకు బోల్తా కొట్టింది. దీంతో పెదపరిమి రోడ్డు మార్గంలో భారీ వాహనాలకు అనుమతి లేదంటూ అధికారులు తెలిపారు.తాత్కాలికంగా గుంతల పూడ్చివేతకు చర్యలు చెప్పారు.గ్రావెల్ తో గుంతలు పూడ్చినా పెద్దగా ప్రయోజనం ఉండదని,కొత్తగా రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.పెదపరిమి రోడ్డు మార్గంలో భారీ వాహనాల రాకపోకలకు అనుమతి నిరాకరించడం వల్ల ఒరిగేదేమీ ఉండదంటున్నారు.

టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా రోడ్ల పరిస్థితిలో మార్పు రాలేదని,ప్రయాణపు కష్టాలు తప్పడం లేదని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్ల మరమ్మతులు చేసినా రాజధాని నేపథ్యంలో నిర్మాణ సామాగ్రితో భారీ వాహనాలు,ఇసుక టిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలు బాగా పెరగడంతో అనతి కాలంలోనే రోడ్లు గుంతలమయంగా మారాయి.గోతుల కారణంగా ఒళ్ళు గుల్లవుతోందని బస్సు ప్రయాణీకులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అధికారులు చెబుతున్న దృష్ట్యా తక్షణమే రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

వాగులతోనూ తప్పని ఇబ్బందులు..

తాడికొండ మండలం లాం,తుళ్లూరు మండలం పెదపరిమి కోటేళ్లవాగు పై లో లెవల్ చప్టాల వల్ల వాగులు పొంగి రోడ్లపై ప్రహిస్తుండడం వల్ల రాజధానికి రాకపోకలు ఇబ్బందికరంగా మారుతుంటుంది.ప్రధానంగా వర్షా కాలంలో అధిక వర్షాల వల్ల వాగులు పొంగి ప్రయాణాలు నిలిచిపోవడం తరచూ జరుగుతోంది. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం వల్ల వాగులు పొంగి ప్రవహించడం, రోడ్లు పాడై పోవడం లాంటి కారణాల వల్ల పలుమార్లు రాజధాని రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది.

అసెంబ్లీలో మాట్లాడినా..

గుంటూరు నుంచి తాడికొండ, తుళ్లూరు మీదుగా సచివాలయం కు రావాలంటే రోడ్డు పాడై ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలతో పాటు కొందరు ఎమ్మెల్యే లు తనతో చెప్పారని, తక్షణమే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అసెంబ్లీలో కోరారు.అయినప్పటికీ రోడ్డు నిర్మాణానికి నేటికీ మోక్షం కలగలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే యుద్ధప్రాతిపదికన గుంటూరు - రాజధాని రోడ్డు నిర్మాణం చేపట్టాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.

రాజధాని పారిశుధ్యకార్మికులకు రూ.21 వేలు జీతం ఇవ్వాలి

పలు తీర్మానాలు ఆమోదం - మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాసరావు, చెంగయ్య

ప్రజాశక్తి–గుంటూరు



శ్రీనివాసరావు



ఎస్ఎస్ చెంగయ్య

రాష్ట్ర రాజధాని అమరావతిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కార్మికులవలె రూ. 21వేలు వేతనం ఇవ్వాలని, మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవా లని, గత సమ్మె కాలం ఒప్పందాలకు సంబంధించిన జి.ఓలు జారీ చేయాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా మహా సభలలో తీర్మానం చేసినట్లు యూనియన్ నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.చెంగయ్య తెలియచేశారు. శుక్రవారం గుంటూరు బ్రాడీపేటలోని సిఐటియు నగర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంగళగిరిలో గురువారం జరిగిన యూనియన్ మహాసభల తీర్మానాలను, నూతన కమిటీ వివరాలను నాయకులు వెల్లడించారు. చెంగయ్య మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీలలో కార్మికులపై పనిభారం పెరిగిందని, 60 ఏళ్లు నిండాయనే పేరుతో కార్మికులను రిటైర్మెంట్ చేస్తున్నారని, వారి స్థానంలో కొత్త కార్మికులను తీసుకోవట్లేదన్నారు. మరణించిన, రిటైర్ అయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకుంటే కుటుంబానికి జీవనాధారంగా ఉంటుందన్నారు. నెల్లూరు, ఏలూరులలో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పనిని వర్క్ ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చే ప్రయత్నం చేస్తుందని, నెల్లూరులో కార్మికులందరూ ఐక్యంగా తిప్పికొట్టారని, ఏలూరులో పోరాటం జరుగుతుందని, వర్క్ ఔట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరటం నిర్వహిస్తామని తెలియచేశారు.యూనియన్ నూతన జిల్లా అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్లాప్ ఆటో డ్రైవర్లను, ఎం.బుక్, బదిలీ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని, మున్సిపాలిటీలలో వివిధ పేర్లతో ఒకేపని చేస్తున్న కార్మికులందరికీ ఒకేరకమైన జీతం చెల్లించాలని అన్నారు. నవంబర్ 15, 16 తేదీలలో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలలో భాగంగా మొదటి రోజు జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పూనేపల్లి శ్రీనివాసరావు, ఎస్ఎస్.చెంగయ్యతో పాటు, కోశాధికారిగా కుంభా శివయ్య, కార్యదర్శులుగా బి.ముత్యాలరావు, వై.మంగయ్య, ఉపాధ్యక్షులుగా పార్వతి, మంగళగిరి పద్మ, టి.బాబుతోపాటు, మరో 18 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో కుంభా శివయ్య, కార్యదర్శి బి. ముత్యాలరావు, పాశం పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

అవయవ దానం.. నలుగురి జీవితాల్లో వెలుగు

ప్రజాశక్తి- తాడేపల్లి



సిహెచ్.ప్రసాద్ (ఫైల్)

బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు రావడంతో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినట్లు అయింది. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల కు చెందిన సిహెచ్.ప్రసాద్ (41) గత కొంతకాలంగా తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు స్థానిక పీపుల్స్ ట్రామా ఆస్పత్రిలో చేర్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు బ్రెయిన్‌లో రక్తస్రావం ఉందని కనుగొన్నారు. చికిత్స అందించినప్పటికీ అతని ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించలేదు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ మణిపాల్ హాస్పిటల్‌కి (తాడేపల్లి) తరలించారు. మణిపాల్ వైద్య బృందం పరీక్షలు అనంతరం బ్రెయిన్ డెడ్‌గా నిర్ణయించారు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు జీవన్దాన్ చైర్మన్ డాక్టర్ కె.రాంబాబు, ఆసుపత్రి డైరెక్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అవయవ దానం జరిగింది. కాలేయం మరియు కిడ్నీ విజయవాడలో అవసరమైన వారికి ట్రాన్స్ ప్లాంటేషన్ నిర్వహించారు. మరొక కిడ్నీ విజయవాడ విజయ హాస్పిటల్‌కు తరలించారు. కార్నియా ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, విజయవాడకు తరలించారు. అవయవ దానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు, మణిపాల్ ఆస్పత్రి వైద్య బృందం అభినందనలు తెలిపారు.

పాడి రైతు సంఘం సదస్సు వాయిదా

ప్రజాశక్తి - తెనాలి

శనివారం జరగాల్సిన పాడి రైతుల సంఘం జిల్లా సదస్సు వాయిదా వేస్తున్నట్లు ఆ సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి శుక్రవారం తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాయిదా వేసిన సదస్సు తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. పాడి రైతులు గమనించి సహకరించాలని కోరారు.

యువతకు దిక్సూచి సాంకేతిక పరిజ్ఞానం

మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్

ప్రజాశక్తి -మేడికొండూరు

రోజు రోజుకి మారుతున్న ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం భావి, భారత యువతకు ఒక దిక్సూచి కావాలని ఇండియా మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్ అన్నారు. మండలంలోని విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐ ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నూతన వరవడి దిశగా దిశగా సాంకేతిక పరిజ్ఞానం బోధనపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్ ను సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆలోచన పరిజ్ఞానాన్ని వినూత్నంగా సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ముప్పై ఏళ్లకు పైగా మైక్రోసాఫ్ట్‌లో పని చేస్తున్నా, బిల్ గేట్స్, స్టీవ్ బామర్, సత్య నాదెళ్ల వంటి ప్రముఖ సీఈవోలతో కలిసి పని చేసి చాలా అనుభవం నేర్చుకున్నాను



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్

అన్నారు. జనరేటివ్ ఏఐ తో సాంకేతికతలో సమూల మార్పులు వచ్చాయన్నారు. మనిషిని అర్థం చేసుకుని సాఫ్ట్‌వేర్ పని చేయటం ఏఐ ప్రత్యేకత అని తెలిపారు. కృత్రిమ మేథ ఎవరిని రీప్లేస్ చేయలేదని, కానీ ఎవరికైనా సహాయకారిగా ఉంటుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్ర మంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తి, ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ నాయకులు కోయా సుబ్బారావు, ఎన్ఆర్ఐ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శరత్, తిలక్ బాబు, కళాశాల ఏవో బి.సీతారామయ్య, కళాశాల ప్రిన్సిపల్ సంజయ్, డీన్ కోటా శ్రీనివాసు, కళాశాలలో పలు విభాగాల హెచ్ఓ డి లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన అమరావతి సాహిత్య ఉత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మూడు రోజుల పాటు వివిధ భాషలు, వాటి సాహిత్య పరిమళాలు గుభాళించాయి. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన సాహిత్య కోవిదులు, విద్యావేత్తలు, కవులు, కళాకారులతో యూనివర్సిటీ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ నెల 22న ప్రారంభమైన అమరావతి లిటరేచర్ ఫెస్టివల్ శుక్రవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. 22న ప్రఖ్యాత స్త్రీ వాద రచయిత్రి ఓల్గా హాజరై భాష సాహిత్య విలువలపై జరిగిన చర్చావేదికలో కీలక అంశాలను ప్రస్తావించారు. గురు, శుక్రవారాల్లో తెలుగు రచయిత పవన్ సంతోష్, ఆంగ్ల రచయిత కెనాటో జిమ్‌లు పాల్గొని ప్రాంతీయ భాషల సంరక్షణ, ప్రాధాన్యతలను వివరించారు. శుక్రవారం ప్రఖ్యాత పబ్లిషర్ మిలీ ఐశ్వర్య పాల్గొని మానవ సమాజానికి ఉపకరించే రచనలపై మాట్లాడారు.

అలరించిన తెలుగు ప్రశస్తి...

అంతర్జాతీయ కూచిపూడి కళాకారిణి కుమారి కోకా విజయలక్ష్మి బఅందం ప్రదర్శించిన తెలుగు ప్రశస్థి నఅత్య రూపకం విశేషంగా ఆకట్టుకుంది. తెలుగు భాషా వికాసం, అభివృద్ధి కోసం గౌతమీపుత్ర శాతకర్ణి, శ్రీకృష్ణదేవరాయులు చేసిన కృషిని ప్రస్తుతిస్తూ అమరావతి, భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాల్లో బయల్పడిన శాసనాల చరిత్రను, అందులో పొందుపర్చిన భాష గొప్పదనం గురించి నృత్యరూపకంలో చక్కగా వివరించారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, జానపద నృత్యాలు అబ్బుర పరిచాయి. ఔకోకా విజయలక్ష్మి, పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మలను సత్కరించారు. అమరావతి కేంద్రంగా అంత ˇర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో తెలుగు ప్రశస్తే ప్రదర్శనకు అవకాశం కల్పించిన రగ్బీ పోటీలు



కళాకారులను సన్మానిస్తున్న నిర్వాహకులు

నేడు క్రీడాపోటీలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా అస్మిత్ర రగ్బీ అండర్ 14 బాలికల విభాగంలో జరిగే పోటీలు ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్ సీబీఎస్ఈలో శనివారం జరుగుతాయని రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ సెక్రటరీ జి.రామాంజనేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్‌లో రగ్బీకి మంచి స్థానం ఉంటుందన్నారు. అరవింద హై స్కూల్ లో ఉన్న అధునాతనమైన ప్లేగ్రౌండ్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లాల నుంచి సుమారు



జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా

గుంటూరు కలెక్టర్‌ను కలిసిన కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గుంటూరు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తమిమ్ అన్సారీయాను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా దర్బార్‌కు వినతుల వెల్లువ

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ సీనియర్ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజక వర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజాదర్బార్‌కు హాజరై వారి సమస్యలను ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. వినుకొండ పట్టణంతోపాటు గ్రామాల్లో సిసి రోడ్లు, విద్యుత్తు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్య క్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వార్డు అధ్య క్షులు ఏ.లక్ష్మిరామ్‌కుమార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఎంపి చేతులమీదుగా అవార్డులు అందుకుంటున్న శాస్త్రి, రమణ

ఎడ్యూ ఐకాన్ అవార్డులు అందుకున్న శాస్త్రి, రమణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

విద్యా రంగంలో కృషి చేసి విద్యార్థుల భవిష్యత్తు రూపు దిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న కెసిపి వారి మాచర్ల కిడ్స్ పాఠశాల ప్రిన్సిపల్ జేవీఎం.రామకృష్ణ శాస్త్రి, 41ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతగా తీర్చిదిద్దిన మాచర్ల వాణి విద్యా నికేతన్ ప్రిన్సిపల్ కేవీ.రమణకు ప్రతిష్టాత్మకమైన ఎడ్యూ ఐకాన్ 2025 నేషనల్ అవార్డు లభించింది . దేశవ్యాప్తంగా విద్యారంగంలో విశిష్టమైన సేవలు అందిస్తున్న వ్యక్తులకు మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నిసా అప్పుస్మా, ట్రస్మాతో కలిసి గురువారం విశాఖపట్నంలోని హోటల్ ఫెయిర్‌ఫీల్డ్ మారియట్‌లో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి భరత్, నిసా అధ్యక్షుడు కుల భూషణ్ శర్మ, అపుస్మా చీఫ్ మెంటర్ కృష్ణారెడ్డి, తులసి విష్ణు ప్రసాద్, మధు, మల్లు బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు మల్లు రామునాయుడు, మల్లు శ్రీవాణి చేతుల మీదుగా రామకృష్ణ శాస్త్రి, రమణ అవార్డును అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.

కల్తీమద్యం లేకుండా చేయడమే లక్ష్యం : చీఫ్‌విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ



సురక్ష యాప్ గురించి అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే

కల్తీ మద్యం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమనీ, కల్తీ మద్యం ఘటనలను పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడానికి ఎక్సైజ్‌శాఖ సురక్ష యాప్‌ను తీసుకొచ్చిందన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి వినుకొండ మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఆర్.కె.మద్యం దుకాణాన్ని సందర్శించి యాప్‌గురించి అవగాహన కల్పించారు. లైసెన్సుదారులు సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయిస్తున్నారా..? యాప్‌లో వివరాలు నమోదవుతున్నాయా లేదా అని పరిశీలించారు. వినియోగదారులకు యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆంజనేయులు మాట్లాడుతూ కల్తీ మద్యాన్ని నియంత్రించడానికి, నాణ్యత, పారదర్శకం చేయడానికి ఎక్సైజ్ శాఖ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకుని కొత్త ఎక్సైజ్ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మాత్రమే మద్యం అమ్మకాలు చేపటాలన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు, సిబ్బంది

సురక్ష పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష యాప్ ఆవిష్కరణ, సురక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ, సురక్ష స్టిక్కర్ను ఎక్సైజ్ సీఐ వి శ్రీనివాసులు ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక వైన్ షాప్ వద్ద చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఈ యాప్ వల్ల తీసుకున్న మద్యం ఎప్పుడు తయారయింది? ఎక్కడ తయారైంది? ఏ కంపెనీది వంటి అంశాలు స్కాన్ చేస్తే తెలుస్తాయన్నారు. దీనివల్ల కల్తీ మద్యాన్ని సులువుగా పట్టుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎస్సై డి పీర్స్ హుస్సేన్, హెడ్ కానిస్టేబుల్ బి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



ఇండ్లల్లో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్
డీఎస్పీ వెంకటరమణ

ప్రజాశక్తి - మాచర్ల

శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన, నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు గురజాల ఇన్చార్జి డిఎస్పీ వెంకటరమణ అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మాచర్ల పట్టణంలోని పాతూరు మెయిన్ బజార్, వడ్డెర బస్తి కాలనీలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీలలో సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రెండు గొడ్డళ్లు, నాలుగు గడ్డ పలుగులను గుర్తించి స్వాధీనపరుచుకున్నారు. అనంతరం డీఎస్పీ వెంకటరమణ, పట్టణ సీఐ వెంకటరమణ, ఎస్సై అనంతకృష్ణతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్య క్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూరల్ సీఐ నఫీజ్‌బాష, ఎస్సై సంధ్యారాణి సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో గురజాల యూనిట్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల : ఏపీఎన్జీవోగా గురజాల యూనిట్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎన్. కృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. శుక్రవారం గురజాలలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కందిమళ్ల నాగరాజు చెప్పారు. డాక్టర్ ఎన్. కృష్ణారెడ్డి రెంట చింతల పిహెచ్‌సిలో నాలుగేళ్ల నుంచి వైద్యునిగా పని చేస్తున్నారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి రజనీ, నాయకులు

వైసిపి 'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నియోజకవర్గంలో వైసిపి ఆధ్వర్యంలో 'వైయస్ ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం' పోస్టర్‌ను శుక్రవారం ఎన్‌ఆర్‌టి రోడ్డులోని కార్యాలయంలో మాజీ మంత్రి విడుదల రజిని ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజా ఉద్యమం ప్రారంభమైందని, పేదలకు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంచేస్తూ ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తామన్నారు. ఆ బాటలోనే జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్థాపించారని, అలాంటి ప్రజల ఆస్తిని, ప్రైవేట్ వర్గాల చేతుల్లోకి వెళ్లనివ్వ మన్నారు. ర్యాలీని చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ప్రజా భాగస్వామ్యంతో విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ, మండలాధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాసు మాట్లాడారు. కార్యక్రమంలో కొప్పుల సాంబయ్య, మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, సుభానీ, జంగాల శింగరయ్య పాల్గొన్నారు.


ఆవేదన వ్యక్తం చేస్తున్న తెనాలిరోడ్డు బాధితులు

రోడ్డు విస్తరణతో జీవనోపాధి కోల్పోతాం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణం తెనాలి రోడ్డు లోని చేనేత వ్యాపారులు, నివాసులు, అద్దెదారులు, కార్మికులు, తెనాలి రోడ్డు విస్తరణ వల్ల జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, సహకరిస్తామని, మాకు టిడిఆర్ బాండ్లు వద్దని, మమ్మల్ని సంప్రదించకుండా, అభ్యంతరాలు తీసుకోకుండా గెజిట్ తీసుకురావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా తీసుకువచ్చిన గెజిట్‌ను వెంటనే రద్దు చెయ్యాలని, 60 అడుగులుగా రోడ్డు విస్తరణ చేసినట్లయితే వందలాది కుటుంబాలవారు తమ జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడతారని అన్నారు. మంత్రి లోకేష్ ఈ విషయాన్ని మానవీయ కోణంలో ఆలోచించి, మంచి ప్రణాళికతో అభివృద్ధి చేయాలని తెనాలిరోడ్డు చేనేత వ్యాపారులు, నిర్వాసితులు, చిరు వ్యాపారులు, కార్మికులు, అద్దెదారులు కోరారు.

నిర్మల ఫార్మసీలో సైబర్ క్రైంపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (స్వయం ప్రతిపత్తి)లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల జాతీయ సేవా పథకం, యాంటీ రాగింగ్ సెల్ సంయుక్తంగా ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్, గుంటూరు రేంజ్ ఐజీ ఎస్.ఎస్. త్రిపాఠి, ఐపీఎస్, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ నాయకత్వంలో సైబర్ క్రైమ్ అవగాహన బృందం హాజరైంది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ పరేడుతో అతిథులను ఆహ్వానించారు. అనంతరం విద్యార్థులు సైబర్ నేరాలపై ప్రదర్శించిన నాటిక ప్రేక్షకులందరినీ ఆకట్టుకుంది. గుంటూరు సైబర్ క్రైమ్ నిపుణుడు జి. రాజకిశోర్, మంగళగిరి ఎస్.ఐ. ఎల్. చిరంజీవులు, క్రైమ్ బ్రాంచ్ మహిళా కానిస్టేబుల్ అరుణ తదితరులు ఆన్‌లైన్ మోసాల నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, డాక్టర్ యు.స్పందన, డాక్టర్ కె.సౌజన్య, జి.సాయి శ్రీలక్ష్మి, లక్ష్మీ శాంత, డాక్టర్ ఎం.మహర్షి, డాక్టర్ జోయల్, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

వర్షాలకు చెన్నకేశవ కాలనీ వాసుల ఇక్కట్లు

ప్రజాశక్తి - దుగ్గిరాల

అకాల వర్షాలకు చేయటానికి పనులు లేక, కుటుంబాలు గడవక, అప్పులు ఇచ్చేవారు లేక స్థానిక చెన్నకేశవ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, జి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వారు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశీలించటం జరిగింది ఈ సందర్భంగా ఇళ్లల్లోకి వర్షపునీరు చేరి వంట చేసుకోవటానికి అవకాశం లేకుండా బయటికి రాలేని పరిస్థితి ఉందన్నారు. పాములు తేళ్లు మండ్రగబ్బలు రాత్రులు ఇంటిలోకి వస్తున్నాయని భయం భయంగా గడపవలసి వస్తుందని చెప్పారు. ప్రభుత్వాధికారులు వారికి నిత్యవసర సరుకులు అందించాలని కోరారు. సిఐటియు నాయకులు జి.శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్. తిరపతమ్మ, డి.రావులమ్మ, పార్వతి, లక్ష్మీ, ఎం.నాగమణి బి.లక్ష్మీబాయి, ఎ.రాజీవ్ భాయ్ పాల్గొన్నారు.

వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి : ప్రియదర్శిని

ప్రజాశక్తి - చేబ్రోలు


పొలాలను పరిశీలిస్తున్న ఎంఏఓ పి.ప్రియదర్శిని

కొన్ని రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల మండలంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని సూచించారు. శుక్రవారం ఆమె పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వర్షాల ప్రభావం వల్ల పంటలకు నష్టం జరగకుండా ఉండేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి పంటలలో నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వెంటనే కాలువల ద్వారా నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని, అలాగే పొలాల్లో నీటి నిల్వ ఎక్కువైతే మొక్కలు కుళ్లే అవకాశం ఉందని, వర్షాకాలంలో తెగులు, పురుగుల ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పంటలను తరచుగా పరిశీలించుకోవాలని సూచించారు. అవసరమైతే వ్యవసాయ విభాగం సూచించిన మందులు మాత్రమే వాడాలని అన్నారు. వర్షాలు తగ్గిన తరువాత వెంటనే ఎరువులు వేయరాదని , పంట దశను బట్టి మరియు నేల తడిని పరిశీలించి మాత్రమే ఎరువుల వాడకానికి పాల్పడాలని చెప్పారు. పంటల పరిస్థితిపై అనుమానాలు ఉన్న రైతులు సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి సాంకేతిక సూచనలు తీసుకోవాలని ఆమె సూచించారు.

రేపు మార్కండేయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ వార్షికోత్సవం

617 మంది విద్యార్థులకు రూ.22,16,100 విలువైన స్కాలర్ షిప్‌లు పంపిణీ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక శ్రీ మార్కండేయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ 42వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్షికోత్సవ సభకు విశిష్ట అతిథులుగా ఏపీ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (రెరా) హెూల్ టైమ్ మెంబర్ మేరువ వెంకటేశ్వర్లు, తిరుపతి టీటీడీ చీఫ్ ఆడిట్ ఆఫీసర్ అందె వెంకటేశ్వరరావు, విశాఖపట్నం సెంట్రల్ జైల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ చుక్కల సూర్యకుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, సీకే జూనియర్ కాలేజ్ సెక్రటరీ, కరస్పాండెంట్ గంజి చిరంజీవి, సీనియర్ సాఫ్ట్ వేర్ ఇంజనీరు (యూఎస్ఏ) జంజనం విజయ్ కుమార్ విచ్చేస్తున్నట్లు ఎంహెచ్ చెప్పారు. 617 మంది చేనేత విద్యార్థులకు రూ.18లక్షల 94వేల 500 మేర స్కాలర్ షిప్ లు, 3,21,600 విలువైన కాలిక్యులేటర్లు, నోట్ బుక్స్, బ్యాగులు, మొత్తం రూ.22 లక్షల 16వేల 100 నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంతో మార్కండేయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ స్కాలర్ షిప్‌లు అందజేస్తోందని కార్యదర్శి రాజశేఖర్ వివరించారు. ఆయనతోపాటు సొసైటీ గౌరవాధ్యక్షులు జొన్నాదుల బాబు శివప్రసాద్ (బాబ్జి), కార్యదర్శి ప్రగడ రాజశేఖర్, మంచా విజయమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యును సందర్శించిన బెర్లిన్ విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్


బెర్లిన్ దేశస్తులను సన్మానిస్తున్న కెఎల్‌యు సిబ్బంది

జర్మనీలోని బెర్లిన్‌కు చెంది వివిధ యూనివర్సిటీల విద్యార్థులు శుక్రవారం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీని సందర్శించారు. అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు జర్మనీ విద్యార్థులకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మతో సమావేశ మయ్యారు. వర్శిటీలో జరుగుతున్న వివిధ రకాల పరిశోధనల గురించి అడిగి తెలుసుకున్నారు. విదేశాలకు చెందిన యూనివర్శిటీలతో కలిసి కెఎల్ వర్శిటీ పరిశోధకులు చేస్తున్న పలు రకాల పరిశోధనల గురించి వీసీ సారధివర్మ వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన తమ వర్శిటీలో జరుగుతున్న పరిశోధనలలో ప్రపంచ స్థాయిలో కెఎల్‌యు ఆచార్యులు సాదించిన ప్రగతిని వివరించారు. అనంతరం విసి డాక్టర్ సారధివర్మ హుమ్‌భోల్ట్ యూనివర్శిటీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు వారికి విదేశీ యూనివర్శిటీలతో తమ వర్సిటీ చేసుకున్న అవగాహన ఒప్పందాల గురించి వివరించారు. ఎం.ఎస్ సి లో ఉన్నత విద్య గురించి వారు డాక్టర్ కిషోర్ బాబును అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి పార్ధ సారధి వర్మ, ప్రొ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ కె రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె..సుబ్బారావు, అంతర్జాతీయ సంభంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, డైరెక్టర్ మారుతి విజయ్, సాక్ డైరెక్టర్ సాయి విజయ్, విదేశీ భాషల విభాగాధిపతి డాక్టర్ బి.జమీందార్, వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ, అంతర్జాతీయ సంబంధాల కోఆర్డినేటర్ టి.వి.ఆర్.డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ చట్టం సవరించాలి : కేసన శంకరరావు


మాట్లాడుతున్న కేసన శంకరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టానికి బీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించేలా సవరణ చేసి మాత్రమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఓబీసీ మహిళలకు సబ్‌కోటా ఇవ్వాలనే డిమాండ్‌పై దేశవ్యాప్తంగా పోరాటాలు కొనసాగుతున్నా, కేంద్రంలోని ఏ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. మోడీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం హర్షణీయమైనా, బీసీ మహిళలకు సబ్‌కోటా ఇవ్వక పోవడం అన్యాయమని అన్నారు. ఈ నెల 29న తిరుపతి లోని ఆర్డీవో కార్యాలయం వద్ద, అన్నమయ్య సర్కిల్ దగ్గర రాష్ట్రవ్యాప్తంగా బీసీ మహిళా నాయకులు ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక వర్కింగ్ ప్రెసిడెంట్ కే క్రాంతి కుమార్, మంగళగిరి బీసీ మహిళా నాయకురాలు జయలక్ష్మి, కోలా అశోక్, కె.శివరాం బాబాజీ, చిప్పాడ చందు, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.


గోడౌన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో

ఈవీఎంలు తనిఖీ చేసిన ఆర్డీవో

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఈవీఎంలు, వివి ప్యాడ్‌లు భద్రపరిచిన మండలంలోని రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్‌ను గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతి నెలా నిర్వహించే తనిఖీల్లో భాగంగా గోడౌన్‌లో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసి స్థానిక తహశీల్దార్ జె.ప్రసాదరావును వివరాల అడిగి తెలుసుకున్నారు. ఆర్ అండ్ బి ఏఈ అరుణ్ కుమారి, అగ్నిమాపక శాఖ నుంచి అనిల్ సింగ్, విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, రెవెన్యూ సిబ్బంది ఆర్డిఓ వెంట ఉన్నారు.

చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - తెనాలి

ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హై స్కూల్‌లో విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలను చిత్ర లేఖనం ఉపాధ్యాయుడు బెల్లంకొండ వెంకట్ పర్యవేక్షించారు. క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేతలకు అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, స్కూలు ప్రధానోపాధ్యాయులు షేక్ కరీముల్లా బహుమతులు అందజేశారు. అనంతరం పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, గుత్తా వెంకటరత్నం, కొల్లి రాజేంద్రప్రసాద్, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. అలాగే పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఇ - క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి


మాట్లాడుతున్న ఏవో సుధీర్‌బాబు

శనివారంలోగా రైతులు ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు చెప్పారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు ద్వారా రైతులకు పలు విధాలుగా మేలు జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు 16,625 ఎకరాలలో ఈ క్రాప్ నమోదు జరిగిందని, మిగిలిన రైతులు గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాల న్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు ప్రకఅతి వైపరీత్యాలు సంభవించి పంట నష్టం జరిగితే బీమా చెల్లింపుకు, ఎరువులు, విత్తనాలు రాయితీపై ఇచ్చేందుకు, ధాన్యం కొనుగోలుకు అవకాశం ఉంటుందన్నారు.

రైస్ మిల్లును పరిశీలించిన జేసీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని ఈమని గ్రామంలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర రైస్ మిల్లును జిల్లా జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీ వాస్తవ్ శుక్రవారం పరిశీలించారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లుకు తరలించే క్రమంలో ఈ పర్యటన చేశారు. ఈ సందర్భంగా అధికారులకు అనేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లయి అధికారి తులసి, తహశీల్దార్ ఐ.సునీత సిఎస్‌డిటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - తెనాలి రూరల్

పట్టణంలో 11 కెవి విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు చేపట్టిన కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డిఇఇ బి.అశోక్ కుమార్ శుక్రవారం తెలిపారు.

వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీగా గంగాధరరావుకు మళ్లీ ఉత్తర్వులు



ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్చార్జి విసిగా ఆచార్య కంచర్ల గంగాధరరావును తిరిగి నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన ఉపకులపతి విధులలో చేరే వరకు గంగాధరరావు తాత్కాలిక ఉపకులపతిగా వ్యవహరించనున్నట్లు ఉన్నత విద్యా మండలి విభాగం సెక్రటరీ టు గవర్నమెంట్ సెక్షన్ ఆఫీసర్ పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇన్చార్జి విసి జీతాలు మినహా ఎటువంటి ఆర్థికపరమైన పాలసీ నిర్ణయాలను తీసుకోరాదని ఉత్తర్వులలో లలో పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు ఎటువంటి బిల్లులు చెల్లించవద్దని నూతన నియామకాలు చేపట్టవద్దని ఉత్తర్వులలో తెలిపారు. అయితే శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులలో గంగాధర్ రావు పేరును ప్రత్యేకంగా ఎక్కడా పేర్కొనకపోవడం కొసమెరుపు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాణిక్యవరప్రసాద్, లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి, తదితరులు

సంక్షేమ భాస్కరుడు ఎస్.ఆర్. శంకరన్

ప్రజాశక్తి-గుంటూరు

నిరుపేదల పెన్నిధిగా, ఐఎఎస్ గాంధీగా ఎస్.ఆర్. శంకరన్ నేటి సమాజంలో చిర స్థాయిగా నిలిచిపోతారని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ఎస్.ఆర్. శంకరన్ 91వ జయంతి సందర్భంగా బ్యూరోక్రసీ నాడు – నేడు అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ప్రసంగిస్తూ రాజకీయాల్లో, అధికార యంత్రాంగంలో అవినీతిని రూపుమా పడానికి ఎన్నికల సంస్కర ణలు రావాలని అన్నారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సరళీకరణ ఆర్థిక విధానాలతో సంపద పోగుబడి, రాజకీయాలు ధనమయంగా మారడంతో బ్యూరోక్రసీ అవినీతి మయంగా మారిందన్నారు. బ్యూరోక్రసి రాజ్యాంగబద్ధంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించగల మన్నారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలన, సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు, ఐటిడిఏ ఏర్పాటు, జోగిని వ్యవస్థ, బాలకార్మికుల వ్యవస్థల నిర్మూలన, పనికి ఆహార పథకం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బలహీన వర్గాలకు తోడ్పడే విధంగా శంకరన్ విశేషకృషి చేశారన్నారు. నేడు రాజకీయ నాయకులు, బ్యూరోక్రసీలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయా యన్నారు. ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మ ణ్యం మాట్లాడుతూ ఉన్నతాధికారుల పదవీ విరమణ అనంతరం కనీసం ఐదేళ్లపాటు ఎలాంటి పదవులు వారికి కట్టబెట్ట రాదని తెలిపారు. కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ శంకరన్ తన పదవీ కాలంలో నిష్కళంకంగా సేవలను అందించారని అన్నారు. కార్యక్రమంలో కొరటాల శేషగిరిరావు, ఎస్.ఆర్.శంకరన్ ప్రజాసంక్షేమ సంఘాల అధ్యక్షు లు బి. కోటేశ్వరరావు విశ్రాంత ఏఎస్పీ చలపతిరావు, డాక్టర్ టి. సేవాకుమార్, రేట్ పేయర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓ. నారాయణరెడ్డి, కొండవీడుకోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తదితరులు ప్రసంగించారు. తొలుత శంకరన్ జీవితంపై ఎస్.ఆర్. శంకరన్ మెమోరియల్ ట్రస్ట్ ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

డ్రోన్ టెక్నాలజీపై చలపతిలో వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు



వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో డ్రోన్ టెక్నాలజీపై ఇపిఐటి రీసెర్చ్ ప్రైవేటు ల్యాబ్స్ వారు మూడ్రోజుల వర్క్‌షాప్ నిర్వ హిం చారు. ఈ వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్ర శేఖర్ మాట్లా డుతూ రాబోయే రోజుల్లో ప్రతి రంగాన్ని డ్రోన్ ప్రభా వితం చేస్తుందని డ్రోన్ టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఇటీవల వరదల సమ యంలో విజయవాడ వరద బాధితులకు విశేష సేవలు అందించిందన్నారు. వ్యవసాయం, నిర్మాణ రంగం, భద్రత, విపత్తుల నిర్వహణ, వినోదంలో డ్రోన్ల వినియోగం ఉందన్నారు. ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పి.వి. నరేంద్రకుమార్ ప్రసంగిం చారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో డ్రోన్ మేనేజర్ కె.ప్రశాంత్, వి.చరణ్, డి.విలియం, కె.నాగేశ్వరరావు, డ్రోన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో బాలోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో శుక్రవారం బాలోత్సవం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా కోఆర్డినేటర్ డి.తిరుపతిరెడ్డి హాజరై బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని 20 రోజుల ముందుగానే నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహం నింప టానికి కృషి చేస్తున్నందుకు డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. ఈ బాలోత్సవంలో లిటరరీ, కల్చరల్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగాల్లో 37 ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు, 3414 బహుమతులు ఇవ్వబోతున్నట్లు స్కూల్ డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బెలూన్లు ఎగురవేస్తున్న తిరుపతిరెడ్డి

పత్తి రైతుల నమోదు ప్రారంభించాలి

ప్రజాశక్తి-గుంటూరు : పత్తి రైతుల రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వ్యవ సాయ, మార్కెటింగ్ అధికారు లను ఆదేశించారు. పత్తి, ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రైతు సేవాకేం ద్రం వారిగా రైతులతో సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు తెలియజేయాలన్నారు. ప్రాంతాల వారీగా పత్తి ఉత్పాదకత వివరాలు సమర్పిం చాలని, కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి మాట్లాడుతూ రైతుల రిజిస్ట్రేషన్ ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాలో 94,290 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనా వేస్తున్నామని చెప్పారు. పొడవువైన ప్రధాన పత్తికి క్వింటాలుకు రూ.8,110, పొట్టిగా ఉన్న ప్రధాన పత్తికి క్వింటాలుకు రూ.7,710 మద్దతు ధర ఉందన్నారు. తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు ప్రాంతాల్లో ఎక్కువగా దిగుబడి వస్తుందని తెలిపారు. పౌర సరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ కె.తులసి ధాన్యం సేకరణ ప్రక్రియ వివరాలు తెలిపారు. పత్తి రైతుల సంఘం అధ్యక్షులు హరనాథ బాబు మాట్లాడుతూ ఒక ప్రాంతానికి మ్యాప్ అయిన మిల్లులు యాప్‌లో కనిపించడం వలన ప్రయోజనం కలుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జెడిఎ అయితా నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఏ.చంద్రిక, జిల్లా పౌర సరఫరాల అధికారి విజయలక్ష్మి, రవాణా అధికారి శ్రీహరి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ రాజేంద్రషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో పత్తి కొనుగోళ్ల నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికా రులను ఆదేశించారు. కలెక్టరేట్లో అధికారులతో పత్తి కొనుగోళ్ల ప్రక్రియపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలకు వెళ్లక ముందే తేమ శాతం గురించి రైతులకు తెలియజేయాలన్నారు. వారంవారం జిల్లాలో మండలాల వారీగా పత్తి ఉత్పత్తి అంచనా వివరాలు సీసీఐకి అందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం. జగ్గారావును ఆదేశించారు. తేమ మీటర్లు అన్ని మార్కెట్ కమిటీల్లో అందుబాటులో ఉంచాలని లీగల్ మెట్రాలజీ అధికారులు తేమ మీటర్లను పరీక్షించిన తర్వాతే ఉపయోగించాలన్నారు. ఒక హెక్టారుకు 15 క్వింటాళ్ల వరకూ పత్తి కొనుగోలు చేయనున్నామని సీసీఐ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కాపస్ కిసాన్ యాప్, సీఎం యాప్ లలో గ్రామ వ్యవసాయ సహాయకులు చేపట్టే రిజిస్ట్రేషన్ ఆధారంగా కొనుగోళ్లు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే రైతులు కోరుకున్న తేదీలో కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించనున్నామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఉపేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్



సమావేశాల్లో మాట్లాడుతున్న గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్‌లు

అన్ని మండలాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో అన్ని మండల మార్కెట్ యార్డుల్లోనే కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు బిక్కి శ్రీనివాసరావు గుంటూరులోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజర్ రాజేంద్ర షాకు వినతిపత్రం అందజేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రతి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులోనే కొనసాగించాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం రూ.8110లు తగ్గకుండా, నిబంధనల పేరుతో పత్తిని తిరిగి పంపించకుండా చర్యలు తీసుకోవాలని, సిసిఐ విజిలెన్స్ పర్యవేక్షణ నిరంతరం ఉండాలని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పత్తి కొనుగోలుదారులు, జిన్నింగ్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈక్రాప్ ఆధారంగా కౌలు రైతుల పత్తిని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఎదుర్కొనే ఆయా సమస్యలను సిసిఐ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, రైతులకు నష్టం లేకుండా చూడాలని కోరారు.



సిసిఐ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘాల నాయకులు

రాష్ట్రస్థాయి కళాఉత్సవ్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడలోని మురళి రిసార్ట్స్‌లో రెండ్రోజులపాటు నిర్వహించిన కళాఉత్సవ్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. గెలుపొందిన విద్యార్థులకు ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సోలో క్లాసికల్ మ్యూజిక్‌లో హిందూ స్కూల్ విద్యార్థి ఆలా పద్వి మనోజ్‌కుమార్ ప్రథమ స్థానం సాధించాడు. అలాగే శ్రీ వెంకటేశ్వర బాలకుటిర్ విద్యార్థి ఏ.హృతిక క్లాసికల్ సోలో డాన్స్‌లో ప్రథమ స్థానం సాధించింది. వేల్పూరు జడ్పీ.హెచ్.ఎస్ విద్యార్థులు థియేటర్ విభాగంలో రెండో స్థానాన్ని సాధిం చారు. మొదటి స్థానం సాధించిన వారు జాతీయ స్థాయికి ఎంపిక అవుతారని అధికారులు తెలిపారు. ఆయా విద్యార్థులకు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ విమలకుమారిని గుంటూరు పల్నాడు డిఇఒలు సివి.రేణుక, చంద్రకళ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న రాష్ట్ర అధికారులు

జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్‌ను కలిసిన గుంటూరు కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జ్యుడిషల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తంకుమార్‌ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరి మండలం కాజా వద్ద ఉన్న ఏపీ జ్యుడీషియల్ అకాడమీలో శుక్రవారం డైరెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, డిఆర్ఒ ఎన్ఎస్‌కే ఖాజావలి, ఏంటీఎంసీ కమిషనర్ ఆలిం భాష ఉన్నారు.

మలినేని కాలేజీలో ముగిసిన హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఈ విద్యార్థులకు మేక్ స్కిల్డ్ ఆధ్వర్యంలో ఐఒటి విత్ జెన్ అండ్ ఏజెంటిక్ ఎఐ అంశంపై 36 గంటల హ్యాకథాన్‌ను నిర్వహించారు. ఈ ఇంటెన్సివ్ హాకథాన్‌లో విద్యార్థులు సాంకేతిక సవాళ్లు, కోడింగ్, మోడల్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మలినేని సంస్థల ఛైర్మన్ డాక్టర్ పెరుమాళ్లమాట్లాడుతూ నేటి టెక్నాలజీ యుగంలో ఐఒటి, ఏజెంటిక్ ఎఐ, జనరేటివ్ ఎఐ వంటి సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్‌ను మలుపు తిప్పగలవన్నారు. విద్యార్థినులు ప్రాజెక్టులను కేవలం ల్యాబ్ వరకే పరిమితం చేయకుండా, వాటిని రియల్‌టైమ్ ఎన్విరాన్మెంట్‌లో అమలు చేయగలిగేలా నేర్చుకోవాలి. అందు కోసం కళాశాలలో ఎఐ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. వీటిద్వారా విద్యార్థినులు తమ సజనాత్మక ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చి, సమాజంలోని సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కనుగొనాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రసంగించారు. జ్యూరీ సభ్యులు ఆంధ్రా స్టార్టప్స్ సీనియర్ కన్సల్టెంట్ నందకిషోర్‌రావు, హాఫ్ బ్రెయిన్ సీఈవో బన్నీ నాయుడు, గాటెక్ సీఈవో ఎం.పవన్ విజయ్‌కుమార్ పాల్గొని ప్రాజెక్టులు పరిశీలించి విజేతలను ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, హెచ్ఒడి డాక్టర్ జి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ప్రశంసాపత్రాలు అందచేస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోటరీ క్లబ్ పండరీపురం ఆధ్వర్యంలో వరల్డ్ పోలియో డే సందర్భంగా హీలియోస్ చౌదరయ్య స్కూల్‌లో పోలియో నిర్మూలనలో రోటరీ పాత్ర గురించి ఎస్సే రైటింగ్ శుక్రవారం నిర్వహించారు. దానికి సంబంధించి మధ్యాహ్నం 3 గంటలకు చౌదరయ్య స్కూల్‌లో ఎస్సే రైటింగ్‌లో విజేత లైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు లను అంద చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ షేక్‌రఫాని పాల్గొన్నారు. క్లబ్‌అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు అధ్యక్షత ఇహించిన కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మనోజ్ అసిస్టెంట్ గవర్నర్ రాఘవయ్య, రాజు, సింగారావు, అలంగర్ మోహన్, స్కూల్ ప్రిన్సిపల్ బాష, వైస్ ప్రిన్సిపల్ రమ్యశ్రీ, భూలక్ష్మి మేడం పాల్గొన్నారు.

మిరపలో సస్యరక్షణ చర్యలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మిరపలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పెదకూర పాడు జోన్ ఉద్యానవన శాఖ అధికారి సురేష్ కోరారు. శుక్రవారం ఆయన మిరప పొలాలను పరిశీలించారు. అధిక వర్షాల వల్ల మిరప మొక్కలు వాడబడి తలలు వాలినట్లుగా కనపడితే లీటర్ నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ 19:19:19 ఐదు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలుపు కొని పిచికారి చేయాలన్నారు. ఎండుతెగులు సోకకుండా రీడోమిల్ గోల్డ్ అనే తెగులు మందులు లీటర్ నీటికి రెండు గ్రాములు చొప్పున కలుపుకొని మొదలు తడిచే విధంగా పిచికారి చేస్తే ఫలితం ఉంటుందన్నారు. వేరు కుళ్ళు ఆశించ కుండా లీటర్ నీటికి కాపర్ ఆక్సిక్లోరైడ్ తెగులు మందుని మూడు గ్రాములు లీటర్ నీటికి ప్లాంటోమైసిన్ 50 గ్రాములు 200 లీటర్ల నీటికి చొప్పున కలుపుకొని మొదలు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలని సూచించారు. ఆకుమచ్చ తెగులు ఆశించకుండా ప్రాపికోన జోల్ తెగులు మందును 1 మీ.లీ.లీటర్ నీటికి చొప్పున కలుపు కొని పిచికారి చేయాల న్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి వీహెచ్‌ప బాజీ, మిరప రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆధార్ క్యాంప్

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆధార్ క్యాంప్ నిర్వ హించారు. ఈ క్యాంపులో విద్యార్థుల పుట్టిన తేదీ సవర ణలు, ఆధార్ అప్డేట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు చంద్రాజుపాలెం సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ఎం.కొండ పాల్గొన్నారు.



పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఎమ్మెల్యేచే సురక్ష యాప్ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజల సురక్ష, మద్య సంబంధిత నేరాలను అరికట్టడంలో ఏపి ఎక్సైజ్ సురక్ష యాప్ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏపి ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఎక్సైజ్ శాఖలో నకిలీ మద్యం గుర్తించడానికి ఈ యాప్‌ను ఎక్సైజ్ శాఖ అధికారులు అభివద్ధి చేశారన్నారు. గత ప్రభుత్వం నాణ్యతలేని నకిలీ మద్యాన్ని విక్రయించి కోట్లు సంపాదించారని ఎంతో మంది ప్రజల ప్రాణాలను బలి తీసుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ అన్ని రంగాల్లో జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజలు ఈ యాప్ ద్వారా మద్య బాటిల్స్‌పై క్యూఆర్ కోడ్‌స్కాన్ చేసి, అసలైనదా, నకిలీదా అని తెలుసుకోవచ్చన్నారు. ఇఎస్ మణికంఠ మాట్లాడుతూ యాప్ ఆధారంగా ప్రజలు నకిలీ మద్యం గుర్తించి, సమస్యలు ఎదురైతే యాప్ లోనే ఫిర్యాదు నమోదు చేయవచ్చన్నారు. ఎక్సైజ్ సీఐ సోమయ్య, సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏటిఎంల వద్ద మీ పిన్‌నెంబర్ ఎవరికీ చెప్పొద్దు

పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి



మాట్లాడుతున్న సిఐ నాగమల్లేశ్వరరావు

ఏటీఎంలో వద్ద డబ్బు డ్రా చేసేటప్పుడు పిన్ నెంబర్ ఎవరికి చెప్పవద్దు అని సత్తెనపల్లి పట్టణ సీఐ నాగమల్లేశ్వర రావు అన్నారు. శుక్రవారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో జక్కుల లక్ష్మీనారాయణ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్‌కు సైబర్ నేరాలపై పోలీసు వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నాగమల్లే శ్వర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లా డుతూ ఏటీఎం వద్ద డబ్బులు డ్రా చేసేటప్పుడు ఎవరూ పిన్ నెంబర్ చూడకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. వాట్సాప్‌లో వచ్చే లింకులను క్లిక్ చేయ వద్దని అన్నారు. ఎవరితో ఓటీపీ లను షేర్ చేయవద్దని, లాటరీ వచ్చిందని డబ్బులు పంపండని కోరే మెసేజ్లను నమ్మవద్దని అన్నారు. హనీ ట్రాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. సీనియర్ సిటిజన్స్ అవసరమైన సహాయాన్ని పోలీసులకు ఫోన్ చేసి పొంద వచ్చని అన్నారు. ఎస్ఐ పవన్ మాట్లాడుతూ ఎవరికి ఏ అవసరమైన పోలీస్ స్టేషన్‌కు వచ్చి సహాయము పొందవచ్చని అన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ కేబిఆర్జె ప్రసాద్, గౌరవ అధ్యక్షులు జెట్టి సైదులు మహిళా పోలీసు నళిని, పెన్షనర్స్ ప్రభుదాసు, పోతులూరయ్య, జగన్నాథ నాయుడు, శంగారం, లియోరాజు, రామకోటయ్య, మల్లేశ్వరరావు చంద్రయ్య మురహరిరావు, వెంకట్రావు, కమలా కర్‌రావు, అంతయ్య, సుందరసింగ్, క్రీస్తుదాసు, సంగీతరావు, జయనుల్లా మొహిద్దిన్, సత్యంస్వరూప్, దయానందం, రామా రావు, నరసింహారావు, నాగేశ్వరరావు, రమాదేవి పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సిఐ, సిబ్బంది



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి జనార్ధన రావు

లాడ్జిలలో పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిలలో పోలీసులు గురువారం అర్ధరాత్రి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సీఐ ఎస్ సాంబశివరావు ఆధ్వర్యంలోని బృందం లాడ్జిలో రికార్డులను పరిశీలించింది. రూములలో బస చేస్తున్న వారి వివరాలు లాడ్జి యాజ మాన్యాల ద్వారా తెలుసుకున్నారు. లాడ్జి రికార్డు లలో నమోదు చేసిన వివరాలతో సరి చూశారు. ఖచ్చితమైన అడ్రస్ ప్రూఫ్ లేనివారికి ఎట్టి పరిస్థితులలో రూములు కేటాయించరాదని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు లాడ్జిలలో పాల్పడకూడదని హెచ్చరించారు. అలాంటి ఘటనలు తమ దృష్టికి వస్తే కఠినమైన చర్యలు తీసుకుం టామని లాడ్జి నిర్వాహకులను హెచ్చరించారు. సిఐతో పాటు ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

పోలీసుల ఆకస్మిక తనిఖీలు వ్యక్తి ఆత్మహత్యను నివారించగలిగాయి. పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాత్రి లాడ్జిల నిర్వాహకులతో డిఎస్పి బి జనార్ధనరావు సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఎస్పి వెల్లడించిన వివరాల ప్రకారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వారం రోజులుగా సీఐ ఎస్ సాంబశివరావు ఆధ్వర్యంలో లాడ్జిల తనిఖీలు జరుగుతున్నాయన్నారు. ఓ లాడ్జిలో రేపల్లెకు చెందిన వ్యక్తి ఆంజనేయులు ఆత్మహత్యకు పాల్పడేందుకు విష గుళికలు సేవిస్తుండగా, అదే సమయంలో పోలీసులు లాడ్జిలో తనిఖీ చేయడంతో విషయం బయటపడింది. హైదరాబాదులో వ్యాపారం నిర్వహిస్తూ నష్టపోయిన కారణంగా ఆత్మహత్యకు పాల్పడేందుకు లాడ్జిలో దిగినట్లు ఆంజనేయులు వెల్లడించారని, వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించి బంధువులకు సమాచారం ఇవ్వడంతో క్షేమంగా బయటపడ్డాడని చెప్పారు. అయితే లాడ్జి నిర్వాహకులు ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దానిని పోలీసులు కూడా పరిశీలిస్తుంటారని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల ఆనవాళ్లు గుర్తించినా వెంటనే చర్యలు తీసుకుంటారని డిఎస్పి చెప్పారు. సీఐ సాంబశివరావు మాట్లాడుతూ లాడ్జిలలో కనీసం ఆధార్, సరైన గుర్తింపు కార్డు కూడా పరిశీలించకుండా రూములు కేటాయిస్తున్నారని చెప్పారు. కొంతమంది విద్యార్థులు కూడా జంటలుగా లాడ్జిలలో బస చేస్తున్న సమాచారం ఉందన్నారు. నిర్వాహకులు ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కేసుల నమోదులో నిర్వాహకులను కూడా బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై కరిముల్లా సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి హనుమంతరావు

హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

ప్రజాశక్తి- నరసరావుపేట

పాత కక్షల నేపథ్యంలో జరిగిన హత్యకు సంబంధించి శుక్రవారం ముగ్గురు ముద్దాయిలను విను కొండ పోలీసులు అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు పంపారు. నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ మండలం ఏనుగుపాలెం గ్రామానికి చెందిన గుంటూరు శివ అను వ్యక్తిని అదే గ్రామానికి చెందిన చింతల శ్రీను, చింతల సుబ్బారావు, వజ్జా వెంకట్రావు అను ముగ్గురు వ్యక్తులు ఈనెల ఆరో తారీఖున గ్రామంలోని పొలంలో పని చేసుకుంటున్న గుంటూరు శివపై దాడి చేసి పదునైనా ఆయుధాలతో హత్య చేసి పారిపోగా సమాచారం తెలుసుకున్న వినుకొండ సిఐ బి. ప్రభాకర్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. డాగ్‌స్క్వాడ్, సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిలను గుర్తించి శుక్రవారం ఉదయం వినుకొండ పట్టణంలో అరెస్టు చేశారు. ఏనుగు పాలెం గ్రామంలోని పొలంలో నీరు పెట్టుకునే విషయంలో, అక్రమ సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్టు డియస్పి తెలిపారు. మృతుడు శివపై కక్ష పెంచుకున్న చింత శ్రీను మరో ఇద్దరితో కలిసి ఈ హత్య చేసినట్లు వివరించారు. హత్యకు ఉపయోగించిన రెండు గడ్డపారలు, కర్ర, బజాజ్ బైకు, ఒక టీవీఎస్ ఎక్సెల్‌ను ముద్దాయిల వద్ద నుంచి స్వాధీనం పరుచుకున్నారు. కొద్ది రోజుల్లోనే కేసును ఛేదించి ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డుకి ప్రపోజ్ చేస్తున్నట్లు డియస్పి హనుమంతరావు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. లాల్ బహదూర్ నగర్ కు చెందిన కొడవల చాందిని ప్రియాకు రూ. 31,192 వేలు, కుప్పురావుకాలనీకి చెందిన ఉడతా మౌనికకు రూ. 13,591 వేలు, ఇస్లాంపేటకు చెందిన యాదగిరి కీర్తనకు రూ. 30,541 వేలు, బ్యాంకుకాలనీకి చెందిన ఇండ్ల సీతాలక్ష్మికి రూ. 21,986 వేలు, వెజిటేబుల్ మార్కెట్ కు చెందిన నీరజ మధుకు రూ. 81,212 వేల విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వార్డు అధ్యక్షులు అడిగోపుల లక్ష్మిరామ్ కుమార్, తేలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ అసిసెంట్ జయరాజ్

అంటువ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డయేరియా, టైఫాయిడ్, కామెర్లు వంటి వ్యాధులు వ్యాపించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకాష్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ జయరాజ్ కోరారు. కాచి చల్లార్చిన మంచినీరు తీసుకోవాలనీ, నిల్వ ఆహార పదార్థాలు తీసుకోకూడదని చెప్పారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దోలాస్ నగర్ బాప్టిస్ట్ చర్చి రోడ్డులోని ప్రజలకి మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులుపై అవగాహనా కల్పించి ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనారోగ్యంగా అనిపించినపుడు దగ్గరలోని యూపీహెచ్ సికి రావాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ శశి, ఆశాకార్యకర్త పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి

సిడిఎంఏ కార్యాలయం ఎదుట ఈనెల 29, 30 తేదీల్లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి దుర్గారావు, ఏఐటియు సినాయకులు టి.వెంకటయ్య శుక్రవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రతాప్ కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్రంలో వివిధ మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీలలో రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గండికోట దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు నవంబర్ 3వ తేదీ లోపు పరిష్కరించాలనీ, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళనకు పిలుపునిచ్చామని తెలిపారు. ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు.



పోలియో దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, రోటరీక్లబ్ సభ్యులు

కె-రిడ్జ్ ప్రపంచ పోలియో దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రపంచ పోలియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటేరియన్ షేక్. కరీమ్ మోహిద్దిన్ పోలియో నిర్మూలన ప్రాముఖ్యత, చేపట్టాల్సిన చర్యలు గురించి ప్రసంగించారు. పోలియో వైరల్‌వ్యాధి అనీ, ఇది సాధారణంగా చిన్న పిల్లలలో కనపడుతుందని అన్నారు. జాగ్రత్తలు తీసుకోకపోతే పక్షవాతం లేదా శరీర భాగాలు పని చేయలేని స్థితికి తీసుకెళ్లవచ్చని చెప్పారు. స్కూల్ ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో ప్రజలలో అవగాహన పెంచడం, పిల్లలకు టీకాలు అందించడం అత్యంత కీలకమన్నారు. కార్యక్రమంలో రోటేరియన్ బి.మునీధర్‌రెడ్డి, స్కూల్ డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపల్ జి.బర్నబస్, క్యాంపస్ ఇంచార్జ్ కోట బాపూజీ, రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.